జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 4 సంచిక 248 | హైదరాబాద్, జూన్ 27 ఆదివారం 2021 | 8 పేజీలు | వెల : 5.00






◆ హుజురాబాద్ లో రాజకీయ సందడి

◆ భావోద్వేగాలు రగిలిస్తూ ఓటర్లకు ఎర

◆ సెంటిమెంట్ తో ఊగిపోతే...

◆ ఆగమైనట్టే అంటున్న మేధావులు

# గారడీ చేస్తుండ్రు... ఓటరూ.. జరపైలం..

" ప్రజల్లో భావోద్వేగాలను రగిలించడమే నిజమైన రాజకీయం అని తెలంగాణ నాయకులు బలంగా నమ్ముతున్నారు. ఇందులో ఫలానా పార్టీ అనే తేడా లేకుండా అందరూ రాటుదేలిన వారే. హుజురాబాద్ లో ఉపఎన్నిక అనివార్యం అయిన నేపథ్యంలో తెలంగాణ సెంటిమెంట్ మరోసారి తెరపైకి వచ్చింది. , రాష్ట్ర పాలకులంతా, ప్రతిపక్ష నాయకులంతా హుజురాబాద్ లో తిష్టవేసి ప్రచారం చేస్తున్నారు. ఒక ఎమ్మెల్యే సీటు గెలవడం కోసం చేస్తున్న ఆరాటం చూస్తుంటే ఈ ఉప ఎన్నికకు ఎంత ప్రాధన్యత చూపుతున్నారో అర్థమౌతుంది. తనను గెలిపించిన ప్రజలకు న్యాయం చేయకుండా ముక్కూ మొఖం తెలియని మరో నియోజకవర్గ ప్రజల వద్దకు వెళ్ళి ఎంపిపీలు , ఎమ్మెల్యేలు, మంత్రులు, హామీలు ఇవ్వడం పలు విమర్శలకు దారితీస్తుంది."

**వెంకటస్వామి కామెర**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్26, ప్రజాపాలన :ప్రజల బలహీనతను రాజకీయ పార్టీలు, నాయకులు ఒడిసి పట్టుకున్నారు. అభ్యర్థి సామర్థ్యం కు ప్రాధాన్యత ఇవ్వకుండా ఈ బలహీనత ఆధారంగానే వివిధ పార్టీలు అభ్యర్థి ఎంపిక చేస్తున్నారు. మనోభావాలు రెచ్చగొట్టి ఓటర్లను తనవైపుకు తిఃపుకుంటున్నారు.తాత్కాలికంగా ఆనందాన్నిచ్చే ఈ ప్రసంగాలు ప్రజలను తెలియని మత్తులోకి ముంచుతున్నాయి. దీంతో నాయకుల మాటలకు ఊగిపోతూ జేజేలు కొడుతున్నారు. ప్రజల అజ్ఞానాన్ని ఆసరాగా చేసుకుని డబ్బు, మద్యం, తదితర ప్రలోభాలకు లోంగదీసుకుని ఎన్నికల్లో గెలిచి ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లుగా నాయకులు మారిపోతున్నారు. దీంతో ప్రజలు ప్రశ్నించే హక్కు కోల్పోతున్నారు. అధికారం కట్టబెట్టిన పాపానికి ఐదేళ్ల బానిసలుగా మారి హక్కులను అడుక్కోవాల్సి వస్తుంటే నాయకులు దయాదాక్షిణ్యాలపై అభివృద్ధి ఆధారపడి ఉంటుంది.

**నాయకులు మాటల్లో నిజమెంత..?**

ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నట్లు వినేవాడు ఎడ్డోడైతే చెప్పేటోడు ఏదైనా చెపుతాడు అన్నట్లుగా ఉంది ఎన్నికల ప్రచారం . గతంలో ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని గెలిపించి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడుకి గిఫ్ట్ ఇచ్చానని తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు పై తను రివెంజ్ తీసున్నప్పటికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల స్నేహ సంబంధాల వల్ల రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి రాష్ట్ర విబజన లో తలెత్తిన సమస్యలు, నీటి వనరులు,మొదలైన వాటిని స్నేహభభావంతో పరిస్కరిస్తారని సంబురపడిపోయారు. గోదావరి జలాలను ఒడిసి పట్టుకోవాలని ఉమ్మడి ప్రణాళికలు సైతం రసించుకున్నారు. ఐతే నేడు హుజురాబాద్ ఉప ఎన్నికలలో లబ్ధి పొందాలని బావించి న నాయకులు రెండు రాష్ట్రాల మధ్య సెంటిమెంట్ రగిలిస్తూ విమర్శలు మొదలేట్టారు.

రాయలసీమ లిఫ్ట్, ఇరిగేషన్ స్కీమ్, ఆర్ డిఎస్ మొదలైన నీటి వనరులు సమస్యలపైన ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల మధ్య విభేదాలు ముందుకు వచ్చాయి. ఇవి నిజమైన విభేదాల ప్రజల మనోభావాలు రగిలించే పనిలో భాగంగా చేస్తున్నారా అనే చర్చ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతోంది.

**ఏరోటికాడి పదం ఆరోటికాడ**

ఈ మధ్య కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పలు ఎన్నికలలో నాయకుల తీరును పరిశీలిస్తే ప్రజల మనోభావాలను సెంటిమెంటుతో రగిలించడం తప్ప మరేమీ అగుపించటం లేదు. నాయకులు ఏరోటికాడి పదం ఆరోటికాడ అన్నట్లు గా సందర్భాన్ని బట్టి మాటలు మారుస్తున్నారు. నిజమాబద్ లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కూతురు కవిత ను ఓడించడానికి బీజేపీ అక్కడి రైతుల ఆకాంక్షను వాడుకుంది. రైతులకు పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని బాండ్ పేపర్ పై సైతం రాసి ఇచ్చారు.రైతులను నమ్మించి అక్కడ ఫలితం పోందాక బీజేపీ ఆ.. హామీ మర్చిపోయింది. హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికలలో హిందూ, ముస్లిం మైనారిటీల కు సంబంధించిన భావోద్వేగాలతో ప్రచారం చేశారు.

(మిగతా 2లో..)

## రేవంత్ రెడ్డికే టీపీసీసీ పగ్గాలు

**ప్రకటించిన ఏఐసీసీ అదిష్టానం**

**తెలంగాణ కాంగ్రెస్‌లో సుదీర్ఘ ఉత్కంఠకు తెర**



హైదరాబాద్,జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ పీసీసీ చీఫ్‌గా రేవంత్‌రెడ్డిని కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. వర్కింగ్ ప్రెసిడెంట్లుగా ఐదుగురుని నియమించింది. అజారుద్దీన్, గీతారెడ్డి, అంజన్‌కుమార్ యాదవ్, జగ్గారెడ్డి, మహేశ్ కుమార్ గౌడ్‌లను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది. ఇంకా ప్రచార కమిటీ చైర్మన్‌గా నిజామాబాద్ మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్‌ను నియమించింది. (మిగతా 2లో..)

## కొత్త లేఅవుట్‌లను అనుమతించొద్దు:కేసీఆర్



హైదరాబాద్,జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి: కలెక్టర్ల అనుమతి లేకుండా కొత్త లేఅవుట్‌లను అనుమతించొద్దు అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. నూతన చట్టాల్లోని నిబంధనలను విధిగా అమలు పరచాలని ఆదేశించారు. వలస కార్మికుల పాలసీని రూపొందించాలని కేసీఆర్ అధికారులను ఆదేశించారు. ప్రగతి భవన్‌లో పట్టణ ప్రగతిపై అధికారులతో సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు.

**క్లీనింగ్ ప్రొఫైల్ రూపొందించాలి**

పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణాల వారీగా క్లీనింగ్ ప్రొఫైల్ రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. గ్రామాలు, పట్టణాల్లో రిటైర్డు ఉద్యోగులు, మాజీ సైనికుల జాబితా తయారు చేసి పల్లెప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల్లో వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

(మిగతా 2లో..)



## ఎక్కువగా మోసపోయింది దళితులే:ఉత్తమ్

హైదరాబాద్,జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి: దళిత మహిళ లాకప్ డెత్ దారుణమని కాంగ్రెస్ సీనియర్ నేత ఉత్తమ్‌కుమార్ అన్నారు. (మిగతా 2లో..)

## గుండె సంతోషంతో ఉప్పొంగింది:కేటీఆర్

హైదరాబాద్,జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి: నగరం నడిబొడ్డున ఉన్న అంబేడ్కర్ నగర్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్దిదారుల ఆనందం చూస్తుంటే తన గుండె సంతోషంతో ఉప్పొంగి పోయిందని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. అంబేడ్కర్ నగరంలో నూతనంగా నిర్మించిన 330 డబుల్ బెడ్రూం ఇండ్లను ఇవాళ ఉదయం మంత్రులు కేటీఆర్, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత రెడ్డితో పాటు పలువురు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. అంబేడ్కర్ నగర్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. ఇంత అద్భుతమైన ఇండ్లు నిర్మించి ఇస్తారని అనుకోలేదని స్థానికులు చెబుతున్నారు. ఇదే స్థలంలో ప్రయివేటు అపార్ట్‌మెంట్ కట్టి ఉంటే కోటిన్నర అయి ఉండేదని, కానీ ఒక్క పైసా తీసుకోకుండా సీఎం కేసీఆర్ ఇండ్లు నిర్మించి ఇచ్చారు అని ఆడబిడ్డలు చెబుతున్న మాటలతో గుండె సంతోషంతో ఉప్పొంగిపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇల్లు కట్టాలన్న, పెళ్లి చేయాలన్న కష్టంతో కూడుకున్న పని. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ ఇల్లు కట్టించి ఇచ్చి, ఆడ పిల్లల పెళ్లిళ్లకు అండగా



నిలుస్తున్నారు. పేదల కోసం ఇండ్లు కట్టించి ఇస్తున్న కార్యక్రమం దేశంలో ఎక్కడా కూడా లేదు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో రూ. 9 వేల కోట్లతో ఇండ్లు కట్టించి ఇస్తున్న నగరం భారతదేశంలో హైదరాబాద్ ఒక్కటేనని తెలిపారు. పారదర్శకంగా ఇండ్ల పంపిణీ జరుగుతుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి కేటీఆర్ తెలిపారు.



# రసా బస నడుమ చెన్నారం గ్రామ సభ..



పాలేరు, జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి:ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఈరోజు నిర్వహించిన గ్రామ సభ కు 11 మంది సభ్యులు గల గ్రామ పంచాయతీ లో ముగ్గురు వార్డ్ నెంబర్లు ఒక సర్పంచ్ తో క్వరం లేకుండానే నిర్వహిం చిన చెన్నారం గ్రామ సభ సభలో ఒకదానికి ఒకటి పొంతన లేనిసమదనలు కార్యదర్శిని హరితహారం మొక్కల గురించి 2019- 2020 సంవత్సరం మరియు 2020-2021సంవత్సరం లోహరితహరంలో ఎన్ని మొక్కలు నాటి నారు ఎన్ని బతికిఉన్నవి అని టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కిలారు వెంకటేశ్వర్లు, అడిగిన ప్రశ్నకు పంచాయతీ కార్యదర్శి సమాధానం దాటవేశారు దీనికి నిరసనగా సమావేశం నుండి మాజీ సర్పంచ్ చాగంటి మధుసూదనరావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు చింతనిప్పు సైదులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోదాటి శ్రీనివాస రావు సభ నుండి బయటకు వెళ్లిపోయారు అనంతరం గంజికుంట్ల వెంకన్న, మాట్లాడుతూ చెన్నారం నుండి రాజేశ్వరపురం వెళ్ళు మెయిన్ రోడ్డు కు రోడ్డు పక్కన 13 నెలల క్రితం తోవ్విన కండకంను వాహన దారులు వెళ్ళుటకు ఇబ్బందిగా ఉందని అడగగా సర్పంచి నిర్లక్ష్య సమాధానంతో మా దగ్గర డబ్బులు లేవ్వు అంటూ దాటవేస్తూ.. మరి 22 లక్షల నిధులు గ్రామపంచాయతీ అకౌంట్ లో ఉండగా ఆ నిధులతో సిసి రోడ్లు మాత్రమే పోతాము అంటూ ఊర్లో సిసి రోడ్డు అవసరం లేదా అంటూ తిరుగు సమాధానం.. గ్రామపంచాయతీకి వచ్చిన నిధుల గురించి ఆడ గగా మావద్ద రికార్డు లేవంటు రికార్డులు సంవత్సరం నుండి ఆడిట్ వద్దనే ఉన్నాయంటూ సమాధానం దాట వేస్తున్నారు. ఇట్టి సమావేశమునకు ఉప సర్పంచ్ నల్లమల వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు. నెమలి మిన్నయ్యు, బట్టపోతుల విజయ్, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## వికలాంగుల కో కన్వీనర్ సభ్యుల ఎంపిక



జగిత్యాల, జూన్26 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ కార్యాలయ ఆవరణంలో వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కోకన్వీనర్ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ కన్వీనర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ వికలాంగుల సంఘాల నుండి సామాజిక స్పృహ, సేవా భావం కలిగిన వికలాంగ నాయకులను కో కన్వీనర్ సభ్యులుగా ఎంపిక చేసామని వారు జిల్లా మరియు మండల స్థాయిలో దివ్యాంగులకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో వారి ఆర్థిక సామాజిక భద్రత సంబంధించిన అంశాలలో ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లాస్థాయి నాయకులకు తెలియజేయడం మరియు సమస్యల పరిష్కారం కోసం వికలాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతను నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమాంలో జిల్లా దివ్యాంగుల సంఘం కార్యదర్శి అగ్గర్ ఖాన్ ధర్మపురి ఇంచార్జ్ భాస్కర్ మరియు నూతనంగా ఎన్నికైన కో కన్వీనర్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ నేరాలపై బాధితులు పిర్యాదు చేయవచ్చు - ఎస్పీ సింధూశర్మ



జగిత్యాల, జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సింధుశర్మ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లో సైబర్ క్రైమ్ కు సంబందించిన అంశాలపై దరఖాస్తులు స్వీకరించాలని నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ఆన్లైన్ టోల్ ఫ్రీ నంబర్155260 ద్వారా సైబర్ నేరాలపై బాధితులు పిర్యాదు చేయవచ్చని తెలిపారు. జిల్లాలోని డిఎస్పీలు సిఐలు ఎస్హెచ్ఓ రైటర్ టెక్ టీం రిసెప్షన్ లకు మరియు ప్రొబేషనరీ ఎస్ఐలకు ఐటి సెల్ హైదరాబాద్ నిపుణుల ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదైన సైబర్ నేరాలు వాటిపై దర్యాప్తు విచారణ స్థితిగతులపై సమీక్షించారు. ఈ కాన్ఫరెన్స్ లో ఏ.ఎస్పీ కె. సురేష్ కుమార్ డిఎస్పీలు వెంకటరమణ గౌస్ బాబా ఐటీ కోర్ ఇన్స్ట్రక్టర్ సరిలాల్ మరియు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## కాజిపల్లి గ్రామంలో 77 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభం

జిన్నారం, జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండలం ఖాజిపల్లీ గ్రామం లో 41 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన (యూజీడి)అంతర్గత మురుగునీటి కాలువలు, 36 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంబించారు.ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో ఖాజిపల్లి గ్రామాన్ని అభివృద్ధి గతంలో ముందుకు తీసుకుని వెళ్లడం అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీ ఉపాధ్యక్షుడు కుంచాల ప్రభాకర్, సర్పంచ్ సత్యనారాయణ,ఎంపిటిసి ఆకుల భార్గవ్, మాజీ సర్పంచ్ నవీన్,అశోక్,గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గారడీ చేస్తుంద్రు..!

(మొదటి పేజీ తరువాయి)

దేశ భక్తి గురించి మాట్లాడారు. రోహింగ్యాంగ్ ల ఏరివేత, దేశ బద్రత మొదలైన డైలాగులు చెప్పి ప్రజల్లో సెంటిమెంట్ రగిలించారు. ఫలితం పోందాక కనీసం ఆ ఊసే ఎత్తడం లేదు. ఇదీలా ఉంటే అధికార టీఆర్ఎస్ పార్టీ కూడా అదే దారిని ఎంచుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆంధ్ర పట్టభద్రుల ఓట్లకోసం ఆంధ్ర ప్రజలను ఆకాశానికి ఎత్తుకున్నారు. విశాఖ ప్రజల పోరాటం లో భాగం అవుతామని కేటీఆర్ ప్రకటించారు. కేంద్రం ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులను వ్యతిరేకించారు. రైతు చట్టాలను వ్యతిరేకంగా రైతుల ఆందోళనకు డిల్లీ వెళ్లి అండగా ఉంటామని ప్రకటించారు. సెంటిమెంట్ ఫలించి మెరుగైన ఫలితాలు పొందారు. ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదు. ఎన్నికల అనంతరం బిజెపి , టిఆర్ఎస్ పార్టీలు బాయ్ బాయ్ అంటూ కలిసిపోయాయి. ఒకరిని మరొకరు పొగడ్తలతో ముంచెత్తుకన్నారు. ఆ నాడు వ్యతిరేకించిన బిజెపి పథకాలు నేడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుంది.

### హుజురాబాద్ లో గుర్తు చేసుకుంటున్న తెలంగాణ ఉద్యమం

తెలంగాణ రాష్ట్రంలో ఏమూల ఎన్నికలు జరిగినా ఆ సందర్భాన్ని బట్టి పాలకులు నినాదాలు చేయడం, సెంటిమెంట్ తగిలించడం చేస్తుంటారు. అదేవిధంగా దుబ్బాక ఎన్నికల్లో ముఖ్యమంత్రి పాలన పై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజలు బిజెపి కి పట్టంకట్టారు. అయితే హుజురాబాద్ ఎన్నికలు వచ్చిన సందర్భం,తీరు గత ఎన్నికల కు బిన్నం. తెలంగాణ లో రెండవ నాయకునిగా ఎదిగిన ఈటేల రాజెందర్ కు ఉధ్యమం పార్టీ లో అన్యాయం జరిగిందని బయటకు వచ్చి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలో తెలంగాణ పోరాట యోధుల ఆత్మ గౌరవం అలాగే నీయంత పాలనకు తెలంగాణ ఉద్యమ వ్యతిరేక నాయకులతో కలసిన కెసిఆర్ పాలన కు మద్య ఎన్నికలు జరుగుతున్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి ఈటేల రాజెందర్ తెలంగాణ ఉధ్యమంలో తను పోరాడిన సందర్భాన్ని గుర్తు చేస్తూ ప్రజలమద్దతు కోరుతున్నారు. కేసీఆర్ తెలంగాణ ఉధ్యమ వ్యతిరేకులతో కలసి రాష్ట్రంలో నియంతగా పాలన కొనసాగిస్తున్నట్లుగా చెప్పుతున్నారు. ప్రగతిభవన్ బానిసల బవన్ అని ఈటేల పేర్కొన్న నేపథ్యంలో ముఖ్యమంత్రి పాలన పై మరోసారి చర్చ జరుగుతోంది. ప్రశ్నించిన వారిపై ముఖ్య మంత్రి వ్యవహారించిన తీరును చర్చించు కుంటున్నారు. ఈ మద్యకాలంలో వరంగల్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ జయశంకర్ సార్ జయంతి ని పురస్కరించుకుని ఆరన విగ్రహానికి పూలమాలలు వేసి ఉద్యమంలో సార్ సేవలను యాది చేసుకుని కన్నీళ్లు పెట్టుకున్నారు. ఐతే కేసీఆర్ ది అంతా నటననే అని విమర్శలు చేస్తున్న ప్రతిపక్షాలు జయశంకర్ సార్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఎందుకు ఏర్పాటు చేయలేదనే ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ జలళనరుల దోపిడి పై మాట్లాడిన తెలంగాణ మంత్రి మాటలపై చర్చ జరుగుతోంది. సెంటిమెంట్ కోసమే అదికార పార్టీ ఆంధ్ర పాలకుల దోపిడీ మరోసారి తెరపైకి తెచ్చిందని పలువురు చర్చించుకుంటు న్నారు.

### ప్రజలు గెలవాలి పాలకులు కాదు

గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ " ప్రజలు గెలవాలి పాలకులు కాదంటూ ' బహిరంగ సభలలో తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. నిజమే ప్రజలు గెలవాలంటే ప్రజల సంక్షేమ కోసం పాటుపడే నాయకుడు కావాలి. ప్రజల సమస్యలను విని పరిస్కారించే పాలకులు కావాలి. తమ హక్కుల ను, నిర్బంధం లేకుండా స్వేచ్ఛగా అనుబవించే పాలన కావాలి. ఇచ్చిన హామీలను అమలు చేసే నాయకత్వం కావాలి. దోపిడీ లేని సంక్షేమాన్ని అందించే ప్రభుత్వం ఏర్పడాలి. ఇందుకోసం మీద్దకు వచ్చే నాయకులను నిలదీయండి. ప్రశ్నించండి. మండలానికో మంత్రి , ఊరికో ఎమ్మెల్యే మీ గడపకు వస్తున్నారు. వారిని గెలిపించిన ప్రజలకు న్యాయం చేశారా అని అడగండి. ఓటు వేసి గెలిపించిన ప్రజలను మరిచి మీకు అభివృద్ధి చేస్తామని ఇచ్చే హామీలు మోసపూతమే అని గ్రహించారి. ప్రజాస్వామ్యం అంటేనే ప్రశ్నించడం, ప్రశ్నించకుండా నోటు తీసుకుని ఓటు వేస్తే పాలకులకు మనం బానిసలమే..

## 31 వ డివిజన్ లో సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మేయర్



బాలపూర్:(ప్రతినిధి)ప్రజా పాలన న్యూస్: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పేర్కొన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 31వ డివిజన్ లో శ్రీ సాయి బాలాజీ హోమ్స్ - 2 కాలనిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అభివృద్ధి పనుల్లో జాప్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా ఆ కాలనీలో తిరిగి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంచెలంచెలుగా అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. వీధి వీధి శానిటైజర్ పిచికారి చేయాలిని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ అశోక్ రెడ్డి, ఏఈఈ బిక్కు నాయక్, కాలనీ కమిటీ సభ్యులు రాజు నాయక్, రాము గౌడ్, చంద్రయ్య, రాందాస్, మల్లికార్జున్ మూర్తి మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ రెడ్డికే టీపీసీసీ పగ్గాలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారకమిటీ కన్వీనర్గా సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ, ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్గా దామోదర రాజనర్సింహ, ఏఐసీసీ కార్యాచరణ అమలు కమిటీ చైర్మన్గా మహేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. సీనియర్ ఉపాధ్యక్షులుగా సంభాని చంద్రశేఖర్, దామోదర్రెడ్డి, మల్లు రవి, పొదెం వీరయ్య, సురేష్ షెట్కార్, వేం నరేందర్రెడ్డి, రమేష్ ముదిరాజ్, గోపీశెట్టి నిరంజన్, టి.కుమార్రావు, జావెద్ అమీర్లను ప్రకటించింది.

## ఎక్కువగా మోసపోయింది దళితులే:ఉత్తమ్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ నేతలు చెబితే వారం తర్వాత సీఎం స్పందించారని చెప్పారు. సీఎల్పీ బృందం కలిసినప్పుడు లాకప్డెత్ గురించి తనకు తెలియదని సీఎం అన్నారని చెప్పారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో తెలియని కేసీఆర్కు.. సీఎంగా ఉండే అర్హత లేదన్నారు. 12 శాతం జనాభా ఉన్న మాదిగలకు మంత్రిపదవి లేదన్నారు. దళితుల మీద వేధింపులు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఎక్కువగా మోసపోయింది దళితులేనన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దళితుల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు.

# కొత్త లేఅవుట్లను అనుమతించొద్దు:కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

జులై చివరి నాటికి ప్రభుత్వ శాఖల మధ్య పేరుకుపోయిన బకాయిలను బుక్ అడ్జస్ట్మెంట్ ద్వారా పరిష్కరించాలి. ఇకపై అన్ని శాఖల మధ్య వెంట వెంటనే బిల్లుల చెల్లింపులు జరగాలని చెప్పారు.

**కనీసం ఐదు డంపు యార్డులు**

భవిష్యత్ తరాలను, తెలంగాణ పట్టణాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ప్రతి పట్టణంలో కనీసం ఐదు డంపు యార్డులు ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. పట్టణాలకు దగ్గరలో డంప్ యార్డులకు స్థలాలు సేకరించాలని సూచించారు. హైదరాబాద్ కాస్మోపాలిటన్ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, అందుకు అనుగుణంగా హెచ్ఎండీఏ పరిధిలో పరిసరాల పరిశుభ్రత చర్యలు చేపట్టాలన్నారు. తాగునీరు, రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

**లక్ష జనాభాకు వెజ్, నాన్ వెజ్ మార్కెట్**

నూతన సమీకృత జిల్లా కలెక్టరు కార్యాలయాలకు తరలుతున్నందున ప్రభుత్వ కార్యాలయాల స్థలాలు, ఆస్తులను కలెక్టర్లు స్వాధీనం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఆ స్థలాలను ప్రజా అవసరాల కోసం వినియోగించాలని తెలిపారు. లక్ష జనాభాకు ఒకటి చొప్పున కనీసం 3 ఎకరాల స్థలంలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్లను నిర్మించి పార్కింగ్, తదితర సౌకర్యాలు కల్పించాలన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమాలో భాగంగా పట్టణాలను తీర్చిదిద్దుకునేందుకు 10 రోజుల సమయాన్ని సమర్థవంతంగా అధికారులు వినియోగించుకోవాలి అని సీఎం కేసీఆర్ ఆదేశించారు.

## కాలనీ వాసులందరికీ ధైర్యం చెప్తున్న కార్పొరేటర్



బాలపూర్, జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి:10వ డివిజన్ లో ఉన్న కాలనీవాసులు అందరికీ మనోధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని స్థానిక కార్పొరేటర్ కోరారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల గూడ 10వ డివిజన్ కార్పొరేటర్ బోద్ర మోని రోహిణి రమేష్ ముదిరాజ్ చేతుల మీదగా డ్రై రేషన్ ను కరోనా బారిన పడినా 2 కుటుంబాలకు శనివారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశానుసారం గా మారి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రై రేషన్ అందజేస్తున్న కరోనా బారిన పడిన కుటుంబాలను ఆదుకుంటున్న సంస్థకు ధన్యవాదాలు తెలియజేశారు. కరోనా వచ్చిన ప్రతి ఒక్కరూ మనోధైర్యం కోల్పోకుండా ధైర్యం గా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మారి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ సాంబశివ, బొద్ర మోని రమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల దివ్యాంగుల జేఏసీ కో కన్వీనర్ గా మాదస్తు ప్రవీణ్



మెట్ పల్లి, జూన్ 26(ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల జిల్లా దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కో కన్వీనర్గా మెట్ పల్లికి చెందిన మాదస్తు ప్రవీణ్, తాటిపాముల శంకర్ లను నియామకం చేసినట్లు జగిత్యాల జిల్లా కన్వీనర్ అబ్దుల్ అజీజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వారికి నియామక పత్రం అందజేశారు. వారి నియామకం పట్ల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మండలాల్లో మెగా ప్రకృతి వనం కోసం స్థలం గుర్తించాలి

## – వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ జూన్ 26 ప్రజాపాలన బ్యూరో : వివిధ మండలాలలో మెగా ప్రకృతి వనం కోసం స్థలాలను గుర్తించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సూచించారు. శనివారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజాప్రతినిధులు అధికారులతో హరితహారం కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీ మరియు క్రిమిటోరియం దగ్గర నీటి కోసం బోర్ అవసరం ఉన్న పంచాయితీలు తొందరగా తీర్మానాలు సమర్పించాలన్నారు. వికారాబాద్ నియోజకవర్గం నుండి మూడు మండలాలు జిల్లా స్థాయిలో ఆదర్శ మండలాలుగా ఎంపిక అవ్వడం హర్షించదగ్గ పరిణామమన్నారు. ప్రభుత్వం గ్రామ పంచాయితీల కోసం వెయ్యి కోట్లు విడుదల చేసింది అని గుర్తు చేశారు. ఎండాకాలంలో మొక్కల చుట్టూ తప్పని సరిగా సాసర్ గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. గట్ల పైన నాటిన మొక్కల పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇంటి అవరణలో నాటిన మొక్కలకు ఇంట్లో ఉన్నవాళ్లు ప్రత్యేక చొరవ తీసుకుని మొక్కలను రక్షించాలన్నారు.రోడ్డు పక్కన నాటే మొక్కలకు చాలా వరకు సంరక్షించారని అందరిని అభినందించారు.ఎస్ డబ్ల్యూఎం షెడ్ చుట్టూ కంచె ఏర్పాటు చేసి, వాటిని వినియోగంలోకి తీసుకొనిరావాలన్నారు. హరితహారం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ రివ్యూ సమావేశం ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. పల్లెలు మరియు పట్టణాల పైన ముఖ్యమంత్రి ప్రతేక శ్రద్ధ వహించారు. ఆయా మండలాల పరిధిలోని నిర్దేశించుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయడానికి సన్నద్ధం కావాలని ఆదేశించారు. హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించుకునే భాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధుల పై ఉందన్నారు. మొక్కల సంరక్షణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, జడ్పి వైస్ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీపీ లు చంద్రకళ, విజయ లక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, లలిత, జెడ్పీటీసీ లు ప్రమోదిని రెడ్డి, సుజాత, మధుకర్, మున్సిపల్ కమిషనర్ బుచ్చయ్య, ఎంపిడిఓ లు సుభాషిణి, శైలజ, ఉమాదేవి, బాలయ్య, ఎంపిఓ లు, ఏపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇలాంటి ఘటనలతో పోలీసులపై ప్రజలకు నమ్మకం పోతుంది

## – తెలంగాణ జనసేన వీర మహిళా విభాగం



హైదరాబాద్ : (ప్రజా పాలన) జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు, తెలంగాణ ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ సూచనలతో తెలంగాణ జనసేన వీర మహిళా విభాగం తరుపున తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ కమిషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూరు పరిధిలో మరియమ్మ అనే మహిళ లాకప్ డెత్ గురైన విషయంలో హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు భద్రత అవసరం ఉందని ప్రభుత్వం మరింత భద్రతతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయడంతోపాటు మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రక్షకభటులు రక్షిస్తారని భావిస్తే మరియమ్మను శిక్షించారని ఇది చాలా బాధాకరమైన విషయమని వారి కుటుంబానికి పూర్తిగా అన్ని రకాలుగా ఆదుకోవాలని సూచించారు ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థ తెలంగాణలో ఇంకా బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఇలాంటి ఘటనలతో పోలీసులు పై ప్రజలకు నమ్మకం పోతుందని గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరమహిళా విభాగం చైర్మన్ కావ్య మండపాక, వైస్ చైర్మన్ ఎం.నీహారిక, జనరల్ సెక్రెటరీ పొన్నురు శిరీష, ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.లిఖిత, ఎక్జిక్యూటివ్ మెంబెర్ ఆకుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం ఉపాధ్యక్షులుగా చాట్ల రాజేందర్



ఇబ్రాహీంపట్నం,జూన్ 26(ప్రజాపాలన ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ ఇబ్రహీంపట్నం మండల గిరిజన మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించారు. మండల అధ్యక్షులు బట్టు జక్రయ్య నియామక పత్రం అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో బీజేపీ ఇబ్రాహీంపట్నం మండల ఉపాధ్యక్షులు ఉడుత రాజు, కోశాధికారి సుంచు రణధీర్బీ, జేవైయం మండల అధ్యక్షులు బోడ నవీన్ రెడ్డి, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఖాదీ భూముల విక్రయాల్లో టిఆర్ఎస్ నాయకుల వాదనలు సరైనవి కావు...

## – బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రభాకర్



మెట్ పల్లి, జూన్ 26(ప్రజాపాలన ప్రతినిధి) : పూడూరులో ఖాదీ భూముల అమ్మకాల విషయంలో టీఆర్ఎస్ నాయకుల వాదనలు సరైనవి కావని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాంబారి ప్రబాకర్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014లో భూముల అమ్మకానికి సంబంధించి తీర్మానం జరిగితే అప్పుడు ఆపారని, కాని ఇప్పటి కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు అత్యుత్సహం చూపించి వేలాం వేశారని, అది కూడ బహిరంగ వేలం వేయలేదని పేర్కొన్నారు. ఖాదీ భూముల విషయంలో బహిరంగ చర్చకు సిద్ధమని పేర్కొన్నారు. ఇప్పటికైన ఖాదీ భూములను తిరిగి స్వాదినం చేసుకోవాలని, పూడూరులో అప్పట్లో చేనేత వృత్తిలో పని చేశారు కాబట్టి పద్మశాలి(చేనేత వృత్తి చేసిన) వారికి చెందాల్సిన భూముల్ని వారికే అప్పచెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, జిల్లా ప్రదాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్, మెట్ పల్లి పట్టణ ప్రదాన కార్యదర్శి శ్రీరాం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఖిలా షాపూర్కు బయలుదేరిన బీజేపీ నాయకులు



మేడిపల్లి, జూన్26 (ప్రజాపాలన ప్రతినిధి) : ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలావస్థకు చేరుకున్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోటను కాపాడుకునేందుకు రాష్ట్ర బీజేపీ ఓబిసి మోర్చా పిలుపుమేరకు చలో షాపూర్ ఓబీసీ మోర్చా సారథి ఆలే భాస్కర్ నేతృత్వంలో అశేష రాష్ట్ర నాయకుల సమూహంతో బయలు దేరారు. ఉప్పల్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు ఈగ లక్ష్మీనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులందరూ వారికి ఉప్పల్ రింగ్ రోడ్డు దగ్గర సాదరంగా స్వాగతం పలికి శాలువాలతో పూలమాలలతో సత్కరించి వారితో పాటు ఖిలాషాపూర్ బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్,రావుల బాలక్రిష్ణ గౌడ్, డా శిల్పా రెడ్డి, ఉప్పల్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు రెడ్డిగారి దేవేందర్ రెడ్డి, రెవెల్లి రాజు,గోరిగే వెంకటేష్, వర్కల రాజేందర్ గౌడ్,దయ్యాల అమరెందర్ పాల్గొన్నారు.

# స్మశానవాటిక సమస్యల పరిష్కారానికి కృషి

## కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి



మేడిపల్లి, జూన్26 (ప్రజాపాలన ప్రతినిధి) :ఉప్పల్ డివిజన్ చర్చికాలనీలోని స్మశానవాటిక సమస్యలను త్వరలోనే పరిష్కరించనున్నట్టుగా స్థానిక కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు శనివారం కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి ఈఈ నాగేందర్ తో కలిసి చర్చి కాలనీ స్మశాన వాటికను పరిశీలించారు. డ్రైనేజీ సమస్యతో పడుతున్న ఇబ్బందులను స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లారు. సకాలంలోనే సమస్యలను పరిష్కారం చేయనున్నట్టుగా కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ వసంత, సుధాకర్ ్ణనపాల్ రెడ్డి ,రాజు ,ఏలెక్స ,లుద్ రెడ్డి ,రత్న రెడ్డి ,చిన్న రావు , ,సతీష్ ,బాల ,తమస్ ,బాలశౌరి రెడ్డి వినోద్ ,డేవిడ్ , ఉపేందర్ రెడ్డి ,సుందీప్ ,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, నేమురి లత సత్యనారాయణ, ఆధ్వర్యంలో.. మాదిగ సంఘ సభ్యులకు డప్పులు



ఇబ్రహీంపట్నం, జూన్ 26(ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని గత వారం క్రితం మాదిగ సంఘ పెద్ద మనుషులు మరియు సంఘ సభ్యులు సర్పంచ్, నేమూరి లత సత్యనారాయణ ను కలసి మా సంఘంలో డప్పుల కొరత ఉందని సమస్య చెప్పగా వెంటనే సానుకూలంగా స్పందించిన లత సత్యనారాయణ 20 డప్పులు కొనిస్తానని భరోసానిచ్చారు. ఇచ్చిన మాట ప్రకారంనేడు సంఘ సభ్యుల సమక్షంలో వారికీ అందించినారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కనక జగన్, తిమ్మని అంజయ్య, బొమ్మేన గణేష్ట, శేఖర్, డిస్కో నర్సయ్య, తిమ్మని రాజు, షడ్రక్, సంఘ సభ్యులు మరియు %వీ్.ూ% యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# వానరానికి అంత్యక్రియలు



జగిత్యాల, జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): వేంపల్లి మండలం బీమారం గ్రామంలో ఓ వానరం ప్రమాదవశాత్తు విద్యుత్తు ఘాతంతో మృతి చెందగా, గ్రామ యువకులు సాయినాథ్, నరేష్ , రవి, మురళి వానరానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు.

# ఎమ్మెల్యే కల్వకుంట్లపై అసత్య ప్రచారం మానుకోవాలి...

మెట్ పల్లి, జూన్ 26(ప్రజాపాలన ప్రతినిధి) : ఖాదీ బోర్డు భూముల విక్రయాల్లో కోరుట్ల ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావుపై వస్తున్నవి అసత్య ప్రచారాలు అని, ఆ ఆరోపణలు అవాస్తవమని మెట్ పల్లి పద్మశాలి సంఘ నాయకులు అన్నారు. శనివారం మెట్ పల్లిలో స్థానిక విలేకరులతో వారు మాట్లాడారు. జగిత్యాల జిల్లా పూడూరు ఖాదీ భూముల విక్రయాల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రమేయం ఏమీ లేదని పేర్కొన్నారు. గతంలోని అప్పటి చైర్మన్ అధ్యక్షతన భూముల విక్రయాలు జరిగాయని అన్నారు. ఈ వ్యవహారంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పై వస్తున్న ఆరోపణలు వాస్తవం కాదని అన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు ద్యావనపల్లి రాజారాం, ప్రధాన కార్యదర్శి భీమనాతి సత్యనారాయణ, నాయకులు బాలరాజు, బేతు భాస్కర్, గణేష్, రవి, సృజన్ విజయ్, సాంబారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# వికలాంగుల జాయింట్ కమిటీ కో- కన్వీనర్ నియామకం...



జగిత్యాల, జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కో– కన్వీనర్ గా బీరుపూర్ కు చెందిన చిర్నేని శ్రీనివాస్ ను జగిత్యాల జిల్లా వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ అబ్దుల్ అజీజ్ నియమించారు. మండలంలో వివిధ వికలాంగుల సంఘాల సామాజిక స్పృహ సేవాభావం దివ్యంగులకు మండల స్థాయిలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆర్థిక సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలను ప్రభుత్వ అధికారులకు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

# అక్రమంగా తరలిస్తున్న ఆవుల పట్టివేత




కోరుట్ల,జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల పట్టణం లో అక్రమంగా తరలిస్తున్న ఆవులను ఎపి15 ఎక్స్ 6271నంబర్ గల వాహనం లో తరలిస్తుండగా కోరుట్ల పోలీసులు పట్టుకొని కేస్ నమోదు చేసి గోశాలకు తరలించారు.



# ప్రజాపాలన

## సంపాదకీయం

ఆదివారం 27, జూన్ 2021

## ఎంఎస్ఎంఈల ఆత్మనిర్వాణం

కరోనా మహమ్మారి వ్యాపార స్ఫూర్తిని పూర్తిగా దెబ్బ తీసింది. కొత్త సంస్థల ఏర్పాటును నిరుత్సాహపరిచింది. స్వల్ప పెట్టుబడితో, 20 మంది కంటే తక్కువ మంది ఉద్యోగులతో, తక్కువ అమ్మకాలతో, మరీ ముఖ్యంగా స్వల్పలాభాలతో సంతృప్తిపడే వ్యాపారస్థులను చావుదెబ్బ తీసింది. ఆ వ్యాపారసంస్థలు పతనమవడాన్ని ప్రభుత్వం చూస్తూండిపోయిందే గానీ, వాటిని రక్షించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించలేదు. కోటీశ్వరులు మినహా ప్రతి ఒక్కరూ కరోనా మహమ్మారి బాధితులే. లాక్‌డౌన్‌లు ఆర్థిక కార్యకలాపాలను కుదేలుపరిచాయి. లక్షల సంఖ్యలో ఉద్యోగాలు మాయమైపోయాయి. పేదలు, నిరుపేదలే కాదుబీ ఎగువ, దిగువ మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రతి కుటుంబమూ ఏదో ఒకస్థాయిలో నష్టపోయింది. ఈ విషమకాలంలో వ్యవసాయరంగం, సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ), సేవల రంగం పరిస్థితులను నిశితంగా గమనించాను. మన కార్మికశక్తిలో అత్యధికులు ఉపాధి పొందుతోంది ఈ రంగాలలోనే కదా. ఎంఎస్ఎంఈల గురించి మరింత వివరంగా చూద్దాం. ఒక సీనియర్ బ్యాంకర్ ఇలా వ్యాఖ్యానించాడు: 'మహమ్మారి వల్ల బాగా నష్టపోయింది సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలే. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో ఇప్పటికే ఉన్న నిరర్ధక ఆస్తులకు 60 శాతాన్ని అదనంగా చేర్చింది ఎంఎస్ఎంఈలే. గత ఏడాది ఇవే నెలల్లో కంటే దాదాపు రెండురెట్లు ఎక్కువ'. 2019 మేతో పోల్చితే 2021 మేలో అమ్మకాలు 79 శాతం తగ్గిపోయాయని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఆర్ఏఐ) తెలిపింది. ఇవి ఎంతవరకు నిజమో నిర్ధారించుకోవడానికై విస్తృతస్థాయిలో ఒక టెలిఫోన్ సర్వే జరిపించాను. ఇందుకు తిరుచురాపల్లి రీజనల్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన జవహర్, ఆయన బృందం సేవలను ఉపయోగించుకున్నాను. తమిళనాడు వ్యాప్తంగా ఉన్న ఎంఎస్ఎంఈల వివరాలను సేకరించి ఆయా సంస్థల అధిపతులను వారు 12 ప్రశ్నలు అడిగారు. 2029 మంది ఆ ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ టెలిఫోనిక్ సర్వే ఫలితాలు సీనియర్ బ్యాంకర్, ఆర్ఏఐ తెలిపిన విషయాల కంటే ఘోరంగా ఉన్నాయి. కేంద్ర ఆర్థిక మంత్రి, ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు తమ కిటికీల గుండా వీక్షిస్తున్న 'హరిత అంకురాల'కు ఆ విషయాలు చాలా చాలా భిన్నంగా ఉన్నాయి. సర్వేలో అడిగిన పన్నెండు ప్రశ్నలకు ప్రతిస్పందనలను క్లుప్తంగా వివరిస్తాను. (1) 2019 20లో కంటే 2020 21లో తమ మొత్తం విక్రయాలు బాగా తగ్గిపోయినట్టు 94 శాతం మంది చెప్పారు. (2) అమ్మకాలు తగ్గదల 25శాతం మేరకు ఉన్నట్టు 441 మంది, 26 నుంచి 50శాతం మేరకు ఉన్నట్టు 375 మంది, 59శాతం కంటే అధికంగా ఉన్నట్టు 787 మంది వెల్లడించారు. 291 ఎంఎస్ఎంఈలు మూతపడ్డాయి. (3) 2020 21లో తాము నష్టాలను చవిచూసినట్టు 91శాతం మంది తెలిపారు. (4) 90శాతం సంస్థల విషయంలో నష్టం రూ.10 లక్షల దాకా ఉంది. (5) నష్టాన్ని సొంతనిధులతో భర్తీ చేసుకున్నామని 400 మంది, ఆస్తుల అమ్మకం ద్వారా భర్తీ చేసుకున్నామని 285 మంది, బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడం ద్వారా భర్తీ చేసుకున్నామని 694 మంది చెప్పారు. (6) 2021 ఏప్రిల్ 1 నుంచి మీ పరిశ్రమ నడుస్తోందా అన్న ప్రశ్నకు 44శాతం మంది నడవడం లేదని చెప్పారు. మిగతా వారిలో 10శాతం మంది మాత్రమే తమ పరిశ్రమలు పూర్తిస్థాయిలో పని చేస్తున్నాయని చెప్పారు. (7) 2020 21లో తమ సిబ్బంది వేతన భత్యాలను తగ్గించివేశామని 26శాతం మంది, లే ఆఫ్ విధించామని 33శాతం మంది, సిబ్బందిని తగ్గించి వేశామని 23 శాతం మంది, పైన పేర్కొన్న వాటినన్నిటినీ చేశామని 18శాతం మంది చెప్పారు. (8) 2019 20లో కంటే 2020 21లో తక్కువ మంది ఉద్యోగులనే వినియోగించుకున్నామని 67 శాతం ఎంఎస్ఎంఈల యజమానులు తెలిపారు. 2020 21లో ఉద్యోగాల నష్టం భారీగా ఉందనేది ఒక వాస్తవం. (9) ఎంఎస్ఎంఈలలో అత్యధిక సంస్థలు 20, అంతకంటే తక్కువ మంది ఉద్యోగులను కలిగిఉంటాయి. కరోనా విపత్తు ఫలితంగా తమ సంస్థల్లో ఐదుఉద్యోగాలు లుప్తమయ్యాయని 64శాతం మంది యజమానులు చెప్పగా, 6 నుంచి 10 ఉద్యోగాలు లుప్తమయ్యాయని 23 శాతం మంది చెప్పారు. ప్రతి ఎంఎస్ఎంఈ నగటున ఐదు ఉద్యోగాలను కోల్పోయిందని భావిస్తే లక్షలాది పరిశ్రమలలో లుప్తమైన ఉద్యోగాల సంఖ్య ఎంతో లెక్కించుకోవచ్చు. ఉద్యోగాల నష్టం ఎంత భారీగా ఉందనే వాస్తవమూ మరింతగా విశదమవుతుంది. (10) 2020 21లో ఉద్యోగాల కల్పన పరిస్థితి మెరుగుపడిందా? తీసివేసిన అందరినీ లేదా కొంతమందిని మళ్ళీ ఉద్యోగాల్లోకి తీసుకున్నామని 50శాతం మంది చెప్పగా, ఏ ఒక్కరూ తమ ఉద్యోగాలలో తిరిగి చేరలేదని 50శాతం మంది స్పష్టం చేశారు. (11) 2020 21లో మూతపడిన 1510 పరిశ్రమలలో 470 పునఃప్రారంభం కాలేదు. 828 మాత్రం పాక్షికంగా ప్రారంభమయ్యాయి. కేవలం 14శాతం పరిశ్రమలు మాత్రమే పూర్తిస్థాయిలో మళ్ళీ పని చేస్తున్నాయి. (12) మూతపడి ఉన్న 1349 సంస్థలలో త్వరలోనే పునఃప్రారంభం కాగలమన్న విశ్వాసంతో ఉన్నవి 800 మాత్రమే. 72 సంస్థల యజమానులు తమ పరిశ్రమలను పూర్తిగా మూసివేసినట్టు చెప్పారు. 477 పరిశ్రమల యజమానులకు తాము కోలుకోగలమనే నమ్మకం ఏమాత్రం లేదు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మనుగడను కాపాడేందుకు ప్రభుత్వం ఏమీ చేయలేదన్నది స్పష్టం. అవి తీసుకునే బ్యాంకు రుణాలకు పూచీ వహిస్తామని ప్రభుత్వం ప్రకటించిన మాట వాస్తవమే. అయితే వాటి బ్యాలెన్స్‌షీట్ల (ఆస్తులు, అప్పుల వివరాలు) పరిశీలించిన బ్యాంకులు వాటికి అవసరమైన రుణసహాయాన్ని అంద జేసేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. కేవలం రూ.1,50,000 కోట్ల ఆర్థిక సహాయాన్ని మాత్రమే ఎంఎస్ఎంఈలు పొందగలిగాయి. వాటి సంఖ్య లక్షల్లో ఉందన్న వాస్తవాన్ని మనం విస్మరించకూడదు. వ్యాపార తత్పరతను కరోనా మహమ్మారి పూర్తిగా దెబ్బతీసింది. కొత్త సంస్థల ఏర్పాటును నిరుత్సాహపరిచింది. స్వల్ప పెట్టుబడితో, 20 మంది కంటే తక్కువ మంది ఉద్యోగులతో, తక్కువ అమ్మకాలతో, మరీ ముఖ్యంగా స్వల్పలాభాలతో సంతృప్తిపడే వ్యాపారస్థులను చావుదెబ్బ తీసింది. ఆ వ్యాపార సంస్థలు పతనమవడాన్ని ప్రభుత్వం చూస్తూండిపోయిందే గానీ, వాటిని రక్షించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నించలేదు. ఆత్మనిర్భర్ ఏమో గానీ ఎంఎస్ఎంఈలు ఆత్మ నిర్వాణం పొందాయి.

# నిరంకుశ పాలన...నాడూ నేడూ..!

నాడు ఇందిర, నేడు మోదీ పాలనలోని ప్రధానాంశం అధికారాల కేంద్రీకరణే. ఎమర్జెన్సీ ముగిసిన తరువాత కూడా ఆ కేంద్రీకరణ ధోరణి సమసిపోలేదు. ప్రస్తుత పాలకులు తమ శక్తినీ, అధికారాలను భావజాల సంస్కృతి నుంచి పొందుతున్నందున సమీప భవిష్యత్తులో అది అంతరించే అవకాశం ఎంత మాత్రం లేదు. ఇందిరాగాంధీ 1975 జూన్ 25న దేశంలో 'అంతర్గత' అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని విధించారు. ఆ 21 నెలల కాలానికి, గత ఏడు సంవత్సరాలకు మధ్య ఉన్న వ్యత్యాసాలు స్పష్టమే గానీ పోలికలు చాలా కఠినమైనవి. నలభై ఆరు సంవత్సరాల క్రితం నిర్ద్వంద్వంగా తిరస్కరించిన పరిస్థితులకే మనం ఇప్పుడు మళ్ళీ మన రాజకీయ జీవితంలో ఎలా చేరాం? ప్రజాస్వామ్యం పట్ల దేశ ప్రజల నిబద్ధతను గుర్తించడంలో ఇందిర పూర్తిగా పొరపడ్డారు. ఈ సత్యాన్నే ఎమర్జెన్సీ ఆమెకు నేర్పింది. నేడు అధికారాల సంపూర్ణ కేంద్రీకరణ కూడా కొన్ని వాస్తవాలను గుర్తించేలా ప్రజలను మేల్కొల్పింది. ఆపత్సమయంలో ఆక్సిజన్ సిలిండర్ తమకు అందుబాటులో ఉంటుందనే భరోసాను ప్రస్తుత పాలన ఎంత మాత్రం ఇవ్వడం లేదనేదే ఆ వాస్తవాలలో ఒకటి. ఒకవక్క ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేదా హోం మంత్రి అమిత్ షాలు నిర్దేశించనిదే పాలనా సంస్థలు సొంతంగా వ్యవహరించేందుకు చొరవ చూపడం లేదనేందుకు అనేక నిదర్శనాలు ప్రజల అనుభవంలోకి నిత్యం వస్తున్నాయిబీ మరోపక్క కేంద్ర ప్రభుత్వ పాలనా యంత్రాంగమేమో తాను సర్వత్రా ఉన్నానని నిరంతరమూ ప్రజలకు గుర్తు చేస్తోంది. ప్రజలకు సంక్షేమాన్ని సమకూర్చడం కంటే నిరసనకారులను శిక్షించడం పైనే అది తన దృష్టిని కేంద్రీకరించింది! నాటి ఎమర్జెన్సీలో వలే ఇప్పుడూ అధికారాల కేంద్రీకరణ జరుగుతోంది. ఈ ధోరణి, కొనసాగుతున్న కొవిడ్ సంక్షోభం కంటే ప్రమాదకరమైనది. నాటి ఎమర్జెన్సీ చరిత్ర ఇందిరాగాంధీతో ముడిపడి ఉన్నప్పటికీ దానికి ఆమె ఒక్కరే కారకురాలు కాదు. ఇందిర చిన్నకుమారుడు సంజయ్ గాంధీ ఎమర్జెన్సీ రాజకీయ లక్ష్యాలను అమలుపరచడంలో ఆమెకు అత్యంత విశ్వసనీయుడుగా వ్యవహరించారు. కేంద్ర కేబినెట్, ఎన్నికైన ప్రజాప్రతినిధులను ఉపేక్షించి తమకు ప్రీతిపాత్రులైన సివిల్, పోలీస్ అధికారులతో నేరుగా పాలనా వ్యవహారాలను నిర్వహించడమనేది ఒక కీలక పరిణామం. నాటి ఎమర్జెన్సీకి, నేటి పరిస్థితులకు మధ్య ఉన్న ఒక కీలక పోలిక ఇది. తన ఆదేశాలకు ఒక విస్తరణగా భారత జాతీయ కాంగ్రెస్‌ను ఇందిర మార్చివేశారు. బంగ్లాదేశ్ ఆవిర్భావం ఆమెకు ఎనలేని ప్రజాదరణను సమకూర్చింది. ఈ ప్రజాదరణతో సార్వత్రిక ఎన్నికలలో ఇందిర చరిత్రాత్మక విజయం సాధించారు. 1969 జూలైలో బ్యాంకుల జాతీయకరణ, 1970 సెప్టెంబర్‌లో రాజభరణాల రద్దు పట్ల దేశ ప్రజలు విస్మయం చెందారన్న విషయాన్ని చాలామంది మరచిపోయారు. ఇప్పుడు ప్రధాని మోదీ కూడా కీలకనిర్ణయాలను కేంద్ర కేబినెట్‌ను సంప్రదించకుండా తీసుకుంటున్నారనేది అందరికీ తెలిసిన విషయమే. ఇలా అధికారాల కేంద్రీకరణతో ప్రధానమంత్రి, ఆయనకు విశ్వసనీయుడు అయిన హోంమంత్రి తమ తమ కార్యాలయాల నుంచి నేరుగా దేశ పాలన చేస్తున్నారు. నాటి అత్యవసర పరిస్థితి కాలంలో వలే ప్రస్తుతం కూడా పరిపాలకులను వారి వారి పాలనా సామర్థ్యాల ఆధారంగా కాకుండా ఉదాసీనంగా వ్యవహరించగల నేర్పు ప్రాతిపదికన ఎంపిక చేసుకుంటున్నారు. అధికారంలో ఉన్న రాజకీయనేతలతో ప్రభావితం కాకుండా స్వతంత్రంగా వ్యవహరించిన ఎన్నికల సంఘం, కాగ్, సైనిక దళాలతో పాటు న్యాయవ్యవస్థ సైతం నరేంద్రమోదీ, అమిత్ షా వ్యూహాలు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హిందూత్వ ప్రాజెక్టుకు అనుగుణంగా వ్యవహరిస్తున్నాయి. ప్రభుత్వ విధానాలతో విభేదిస్తున్నవారిని, ఇతర అసమ్మతి వాదులను అరెస్ట్ చేయించేందుకు సిబిఐ, పోలీసులను సమర్థంగా ఉపయోగించుకుంటున్నారు. అయితే నాటి పరిస్థితులకు, నేటి పరిస్థితులకు మధ్య ఒక సూక్ష్మ బేధం ఉంది. ఎమర్జెన్సీలో పోలీసులు సామూహిక అరెస్ట్ చేశారు. ప్రతిపక్ష నాయకులను నిర్బంధించారు. జైళ్ళలో పలువురిని చిత్రవధలకు గురిచేశారు. పౌర స్వేచ్ఛలపై ఆంక్షలు, మానవ హక్కులకు రక్షణ కల్పించే చట్టాల అమలు నిలిపివేత పోలీసుల 'కర్తవ్య నిర్వహణ'లో విశేషంగా తోడ్పడ్డాయి. ప్రస్తుతం మీడియా, న్యాయవ్యవస్థ, రాజకీయ పార్టీలు లాంఛనంగా స్వతంత్ర సంస్థలే. అయితే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని వారికి వ్యతిరేకంగా దేశ ద్రోహ చట్టాలు, ఇతర భయానక చట్టాలను ప్రయోగిస్తున్నారు. తమ నిర్దోషిత్వాన్ని నిరూపించుకునేందుకు ఈ చట్టాలు తమ బాధితులకు ఎటువంటి అవకాశాలు ఇవ్వవనేది గమనార్హం. సంస్థాగత పాలనా ప్రక్రియలను ఉల్లంఘించడం, సుదీర్ఘ వ్యవధిని తీసుకునే ప్రజాస్వామిక పాలనా పద్ధతుల పట్ల అసహనం, సమగ్ర చర్చలు, సంప్రదింపులతో విధాన నిర్ణయాలు తీసుకోవడం పట్ల విముఖత మొదలైనవి ఈ నాయకత్వ శైలి లక్షణాలు. ఆకస్మిక, రాజీలేని నిర్ణయాలు తీసుకోవడం ప్రధానమంత్రి, హోం మంత్రికి పరిపాటి అయిపోయింది. సామూహికంగా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు నిర్వహించడం, బడుగువర్గాల వారు నివసించే మురికివాడలను కూల్చివేయడం అనేవి ఎమర్జెన్సీలో అమలుపరిచిన రెండు ప్రధాన విధానాలు. ఈ రెండిటికీ సంజయ్ గాంధీయే పూర్తిగా బాధ్యుడు. ఈ దేశంలో ప్రజలను అలరించే నిరంకుశాధికార పాలన (ఈస్థటిక్ అథారిటేరియనిజం)కు ఆయన పథనిర్ణేత. ఇప్పుడు నరేంద్రమోదీ ఆ విధానాన్నే మరింత ముందుకు తీసుకుపోయారు. పాత ఢిల్లీ నగరాన్ని పూర్తిగా మార్చివేయాలని సంజయ్ సంకల్పిస్తే, దేశ రాజధాని రూపురేఖలను మౌలికంగా మార్చివేసేందుకు నరేంద్రమోదీ సెంట్రల్ విస్టా ప్రాజెక్టును అమలుపరుస్తున్నారు. అహ్మదాబాద్‌లో క్రికెట్ స్టేడియానికి తన పేరిట పునః నామకరణం చేయడం మొదలైన మోదీ చర్యలు కూడా ఆయన అప్రజాస్వామిక ఆరాటాలను ప్రతిబింబిస్తున్నాయి. ఇవన్నీ మౌలిక ప్రజారోగ్య వసతులు కొరవడి వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయిన కరోనా విషమ కాలంలో తీసుకున్న నిర్ణయాలు, చర్యలు అనే విషయాన్ని మనం మరచిపోకూడదు. నరేంద్ర మోదీ ప్రజాస్వామ్య బద్ధమైన ఎన్నికలను ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చి రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. పార్లమెంట్ ప్రాధాన్యాన్ని ఆయన ఎలా తగ్గించివేస్తున్నారనే దానికి కొత్త వ్యవసాయ చట్టాలకు ఆమోదం పొందిన తీరుతెన్నులే ఒక స్పష్టమైన నిదర్శనం. ఆకస్మిక నిర్ణయాలు తీసుకోవడం ఆయన పాలనా శైలిలో మరొక ప్రధాన లక్షణం. పెద్ద నోట్ల రద్దు, అధికరణ 370 రద్దు, జమ్మూ కశ్మీర్‌ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించడం, 2020 మార్చి 24న దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించడం మొదలైనవి ఇందుకు ఉదాహరణలు. రాజ్యాంగబద్ధ ప్రక్రియలను ధిక్కరించి సొంత శైలిలో నిర్ణయాలు తీసుకోవడంలో మోదీకి గల సామర్థ్యం ఆయనకు అనేక మంది భక్తులను సమకూర్చిందనడంలో సందేహం లేదు. మరో ముఖ్యమైన అంశాన్ని కూడా ప్రస్తావించి తీరాలి. నరేంద్రమోదీ తన ఆగ్రహాన్ని భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పైనే వ్యక్తం చేస్తున్నారు గానీ ఆయన కుమార్తె ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా చూపడం లేదు. ఎందుకని? నిరంకుశాధికార పాలనా వ్యవస్థను నెలకొల్పడంలో ఇందిరను ఒక మార్గదర్శిగా మోదీ భావిస్తున్నారా? ప్రధాని మోదీ అభీష్టం ప్రకారం అన్నీ సాగితే మనం త్వరలోనే ఒక కొత్త రాజకీయ, పాలనా వ్యవస్థలో ఉంటామని స్పష్టంగా చెప్పవచ్చు. ప్రతి ఆకస్మిక నిర్ణయమూ (లేక అసలు నిర్ణయం అనేది లేకపోవడమూ) ప్రజలు పూర్తిగా ఆ సర్వోన్నత నాయకుడుపై ఆధారపడి ఉండేలా చేస్తోంది. తాము రూపొందించిన విధానాలను విధిగా అనుసరించి తీరాలని పాలకులు నిర్దేశిస్తున్నారు. వాటి మంచి చెడ్డలను వివేచించడాన్ని వారు హర్షించడం లేదు. ఉదారవాద సంస్థలు, ఎన్నికల విజయాలపై ఆధారపడ్డ రాజకీయవ్యవస్థలో నిరంకుశాధికార పాలనా సంస్కృతిని ఒక సాధారణ విషయంగా చేయడమే ఇందిర ఎమర్జెన్సీ, మోదీ ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న మౌలిక వ్యత్యానం. ప్రజలను సైద్ధాంతికంగా ప్రభావితం చేయడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్వహించిన సఫల కృషే ఆ వ్యత్యాసాన్ని సుసాధ్యం చేసింది. ఎమర్జెన్సీని చట్టబద్ధంగా పై నుంచి విధించారు. హిందూత్వవాదులు జాతిని ఒక ఆరాధనా లక్ష్యంగా రూపొందిస్తున్నారు. ఎటువంటి అసమ్మతిని, విమర్శలను సహించడం లేదు. హిందూరాష్ట్రకు ముప్పు కలిగిస్తున్నారనే ఆరోపణతో అంతర్గత శత్రువులను సృష్టిస్తున్నారు. ఇందుకు వారు ముస్లింలను లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇందులో భాగంగా వారికి వ్యతిరేకంగా హింసాకాండను ప్రేరేపిస్తున్నారు. అది కొన్ని సందర్భాలలో జాతి హననంగా కూడా పరిణమించింది. హిందూత్వ వ్యతిరేకులలో క్రైస్తవులు, వామపక్షవాదులు, మానవహక్కుల కార్యకర్తలు, గతంలో బీజేపీతో ఉన్న వారితో సహా సకల ప్రతిపక్ష నాయకులు ఉన్నారు. అసమర్థపాలన మూలంగా కరోనా సంక్షోభంలో లక్షలాది మంది మరణించారు. కోట్ల మంది అనేక అవస్థలకు లోనయ్యారు. ఈ విపత్కర పరిస్థితి అధికారాల కేంద్రీకరణ వల్లే ఉత్పన్నమయిందని ప్రజలు గుర్తించారు. మోదీ భక్తులు సైతం ఈ విషయంలో విశాల ప్రజానీకంతో ఏకీభవిస్తున్నారు. అయితే అధికారాల కేంద్రీకరణ అనేది అంత త్వరగా సమసిపోయే పరిణామంకాదు. ఎమర్జెన్సీని ఎత్తివేసిన తరువాత కూడా ఆ ధోరణి కొనసాగింది. అత్యవసర పరిస్థితిని విధించినందుకు ప్రజలకు ఇందిర క్షమాపణలు చెప్పారు. అయితే ప్రస్తుత దేశ పాలకులు తమ శక్తినీ, అధికారాలను భావజాల సంస్కృతి నుంచి పొందుతున్నారు.




ఇది సమీప భవిష్యత్తులో అంతరించే అవకాశం ఎంత మాత్రం లేదు. ప్రజాస్వామ్యం లోపించడమనేది విద్యార్థుల జీవితాలను, ప్రవర్తనలను ఎలా ప్రభావితం చేసేదీ ఢిల్లీ విశ్వవిద్యాలయంలో యువ విద్యార్థులుగా వేము గమనించాము. ఇది నాటి ఎమర్జెన్సీలో మా అనుభవం. ఇప్పుడు సీనియర్ పౌరులుగా కొత్త భావజాల వాతావరణంతో మా బిడ్డలు ఎలా సర్దుకుపోతారా అని మేము విస్మయం చెందుతున్నాం. మేము నాడు ఈ దేశం 'ప్రపంచపు అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థే' కాకుండా 'ఉత్తమ ప్రజాస్వామ్యం' అని కూడా సగర్వంగా చెప్పుకున్నాం. భావి భారత పౌరులు అలా చెప్పుకోగలిగే అవకాశముందా?

# ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో వ్యాక్సినేషన్ ప్రారంభించిన కార్పొరేషన్ మేయర్

బాలపూర్, జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రతి ఒక్కరికి యజమాన్యం కల్పిస్తున్న వ్యాక్సినేషన్ ని సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు కరోనా కట్టడి జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ఉండాలని కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహా రెడ్డి పేర్కొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లో ఉన్న నాదర్ గుల్ గ్రామంలో ఉన్నటువంటి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లలో ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ లు హాజరయ్యారు. పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు వాక్సినేషన్స్ శనివారం నాడు సుమారు పాఠశాల సిబ్బందికి వేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యజమాన్యం మాట్లాడుతూ..... వ్యాక్సినేషన్ లో పాల్గొన్న ప్రతి విద్యార్థి లకు మాస్కు, భౌతిక దూరం పాటిస్తూ, జాగ్రత్తగా ఉండాలని కోరారు. కార్పొరేషన్ మేయర్ మాట్లాడుతూ..... కోవిడ్19 సెకండ్ వేవ్ తీవ్రత వల్ల ప్రతి విద్యార్థికి స్కూల్ బంద్, కరోనా మహమ్మారి వైరస్ విపరీతమైన నష్టం కలిగించిందని అన్నారు. స్కూల్ యజమాన్యం ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్ లలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల సిబ్బంది ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మాస్కు, భౌతిక దూరం, శానిటైజర్స్ లపై అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. కరోనా కట్టడి చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా చర్యలు తీసుకుంటున్న అందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటాచారి, డీఈవో సుశీల్ కుమార్, డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, కార్పొరేటర్లు గూడెపు ఇంద్రసేన, తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీతా శ్రీకాంత్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు మర్రి జగన్మోహన్ రెడ్డి, ఢిల్లీ పబ్లిక్ స్కూలు వైస్ చైర్మన్ కోమరయ్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## పర్యావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం

**- మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య**



మెట్ పల్లి, జూన్ 26(ప్రజాపాలన ప్రతినిధి): మొక్కల పెంపకంతో పర్యావరణ సమతుల్యత బాగుంటుందని, ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య అన్నారు. శనివారం హరితహారం కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి పట్టణంలోని వేంపేట రోడ్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో డివైడర్ ల మధ్యలో సుమారు రెండు వందల పూల మొక్కలను నాటించారు. అనంతరం నాటిన మొక్కలకు నీటిని పోయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, ప్రతి ఒక్కరూ భాగస్వాములై బాధ్యతగా మొక్కలు నాటాలని ఆయన అన్నారు. నాటిన మొక్కలను పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ ఇంజనీర్ విష్ణు, శానిటేషన్ ఇంచార్జ్ ముజీబ్, సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పైడిమడుగు లో రాజరాజేశ్వర పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



కోరుట్ల, జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం పైడి మడుగు గ్రామంలో శనివారం రాజ రాజేశ్వర పెట్రోల్ బంక్ భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ కోరుట్ల జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య,జిల్లా సర్పంచుల పోరం అధ్యక్షులు దారిశెట్టి రాజేష్,కోరుట్ల బీజేపీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డా. జేఎన్ వెంకట్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దమ్మ భీమరెడ్డి,ఉప సర్పంచ్ లాస్య రాము,ఎంపిటిసి గడిగొప్పుల మాధురి గోపాల్,సీసీ బ్యాంక్ చైర్మన్ జగన్, దుంపల ప్రదీప్, మోహన్ రావు,జొగన్ పల్లి, కల్లూరు, సర్వరాజ్ పూర్ గ్రామ సర్పంచ్ లు, గ్రామ వార్డ్ మెంబర్లు,కులసంఘల పెద్దలు,గ్రామ యువత పాల్గొన్నారు.

## భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం ధరణి

**కోరుట్ల తహశీల్దార్ సత్యనారాయణ**



కోరుట్ల,జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల మండలం లోని జొగన్ పల్లి గ్రామం లో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో వున్న భూమి ఏలేటి బుచ్చిరెడ్డి సంబధించిన భూములు అతను మరణించడం వలన కొన్ని సమస్యల కారణంగా చాలా కాలంగా పెండింగ్ లో వుండి భూముల యొక్క పట్టాలు ఆగిపోయాయి. ఈసమస్య ను తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి ఏలేటి బుచ్చిరెడ్డికి సంబధించిన భూములను శాశ్వత పరిష్కారం చూపి అతని మొదటి భార్య ఏలేటి లక్ష్మి ,రెండవ భార్య ఏలేటి రాజ్య లక్ష్మిలకు పట్టాదారు కాపీలు కోరుట్ల తహశీల్దార్ సత్యనారాయణ , జగిత్యాల జిల్లా సర్పంచ్ ల ఫోరం సంఘం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్ చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో జోగన్ పల్లి సర్పంచ్ దుంపల నర్సు రాజ నర్సయ్య ,ఉప సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు.

## కాజిపల్లి గ్రామంలో 77 లక్షల రూపాయల అభివృద్ధి పనుల ప్రారంభం



జిన్నారం, జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి:జిన్నారం మండలం ఖాజిపల్లీ గ్రామం లో 41 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన (యూజీడి)అంతర్గత మురుగునీటి కాలువలు, 36 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డును స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంబించారు.ఆయన మాట్లాడుతూ సమిష్టి కృషితో ఖాజిపల్లి గ్రామాన్ని అభివృద్ధి గతంలో ముందుకు తీసుకుని వెళ్లడం అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలోజడ్పీ ఉపాధ్యక్షుడు కుంచాల ప్రభాకర్, సర్పంచ్ సత్యనారాయణ,ఎంపిటిసి ఆకుల భార్గవ్, మాజీ సర్పంచ్ నవీన్,అశోక్,గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డిని విమర్శించే స్థాయి కాదు అజయ్ ది..



పాలేరు జూన్ 26 (ప్రజాపాలన ప్రతినిధి) :ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం కేంద్రంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారిని విమర్శించే స్థాయి కాదు అజయ్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వంలో కూడా ఉన్నాయి 108, ఉచిత బియ్యం , ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్యశ్రీ, అనేక సంక్షేమ ప్రవేశ పెట్టిన వ్యక్తిని విమర్శించడం నీ స్థాయి కాదు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం క్షమాపణ చెప్పని ఎడల వైయస్సార్ అభిమానులు ఆందోళన నిర్వహిస్తాం.

## యాదిరెడ్డి పార్థీవ దేహానికి నివాళులర్పించిన అందెల



బాలపూర్, జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి: శ్రీ రామాంజనేయ భక్తి భజన మండలి చైర్మన్ కందుకూరు యాదిరెడ్డి మృతికి సంతాపం తెలిపి, వారి కుటుంబానికి తీరని లోటని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీ రాములు యాదవ్ అన్నారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ లోని అల్మాస్ గూడలో శ్రీ రామాంజనేయ భక్త భజన మండలి చైర్మన్ కందుకూరు యాదిరెడ్డి మృతికీ సంతాపం తెలిపి, పార్థివ దేహానికి నివాళులర్పించన మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్ఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్. ఆయన మాట్లాడుతూ..... ఆకస్మిక మృతి చెందిన సంఘటనను వారి కుటుంబానికి అల్మాస్ గూడ ప్రజలకు తీరని లోటని అన్నారు. యాదిరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని.... వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని ఆభగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.కందుకూరు యాదిరెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అల్మాస్ గూడ కార్పొరేటర్లు రామిడి మాధురి వీరకర్ణారెడ్డి, పద్మా ఐలయ్య యాదవ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామిడి శూరకర్ణారెడ్డి, వెంకటరెడ్డి, వినయ్, జక్కిడి శశిధర్ రెడ్డి, సహా పలువురు బీజేపీ, బీజేవైఎం, స్థానిక నాయకులు పెద్దలు , తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల కో కన్వీనర్ సభ్యుల ఎంపిక




జగిత్యాల, జూన్ 29 (ప్రజాపాలన ప్రతినిధి) జిల్లా కేంద్రంలో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ కార్యాలయ ఆవరణంలో వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కోకన్వీనర్ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. జగిత్యాల జిల్లా వికలాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ కన్వీనర్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ వికలాంగుల సంఘాల నుండి సామాజిక స్పృహ సేవా భావం కలిగిన వికలాంగ నాయకులను కో-కన్వీనర్ సభ్యులుగా ఎంపిక చేసామని వారు జిల్లా మరియు మండల స్థాయిలో దివ్యాంగులకు సంబంధించిన ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో వారి ఆర్థిక సామాజిక భద్రత సంబంధించిన అంశాలలో ప్రభుత్వ అధికారులకు, ప్రజాప్రతినిధులకు జిల్లాస్థాయి నాయకులకు తెలియజేయడం మరియు సమస్యల పరిష్కారం కోసం వికలాంగుల జాయింట్ ఆక్షన్ కమిటీ చేపట్టబోయే కార్యక్రమాలకు తమ వంతు బాధ్యతను నిర్వహిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల సంఘం కార్యదర్శి అగ్గర్ ఖాన్ ధర్మపురి ఇంచార్జ్ భాస్కర్ మరియు నూతనంగా ఎన్నికైన కో-కన్వీనర్ నాయకులు పాల్గొన్నారు.

## వలిగొండ మండలంలో 8మందికి కరోనా పాజిటివ్

వలిగొండ ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని వలిగొండ,వర్కట్ పల్లి,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో శనివారం 496 మందికి కరోనా ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో 8మందికి పాజిటివ్ నిర్ధారణ అయిందని,వారికి కరోనా పట్ల తీసుకోవాలిసిన జాగ్రత్తలు తెలిపి,వారిని హోమ్ క్వారెంటైన్ చేశామని డాక్టర్లు సుమన్ కళ్యాణ్,కిరణ్ కుమార్,స్వామి లు తెలిపారు.

## విజయ పాల డైరీ కేంద్రం ప్రారంబించిన పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




గుమ్మడిదల, జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి:గుమ్మడిదల మండల కేంద్రంలో మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నంద్యాల విష్ణు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ పాల డైరీ కేంద్రాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లాలో మొట్టమొదటిసారిగా గుమ్మడిదల మండల కేంద్రంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయ పాల డైరీ కేంద్రాన్ని మండల రైతులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు, స్వచ్ఛమైన పాలు, పెరుగు, నెయ్యి, స్వీట్లు తదితర సామాగ్రి విక్రయాలు కూడా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, ప్రతి ఒక్కరు విజయ పాల డైరీ ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు కె ప్రభాకర్, జడ్పిటిసి కుమార్ గౌడ్,
డి సి ఓ తుమ్మ ప్రసాద్,డిడి మురళీమోహన్, జిల్లా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సత్యనారాయణ, డి పి టి డైరెక్టర్ మోహన్ మురళి, విజయ డైరీ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి,ఎంపీడీవో చంద్రశేఖర్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మండల వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, గుమ్మడిదల గ్రామ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, ఎంపీటీసీలు,నల్లవల్లి ఎంపిటిసి కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, డైరెక్టర్ జయశంకర్ గౌడ్, దేశబోయిన శ్రీనివాస్,మద్దుల బాల్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,విజయ పటాన్చెరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గౌరీ శంకర్ గౌడ్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, నక్క వెంకటేష్ గౌడ్,చిమ్మల దేవేందర్ రెడ్డి, పొన్నబోయిన వేణు, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి,కొండల్ రెడ్డి,ఉప సర్పంచ్ లు మొగులయ్య,సంజీవరెడ్డి,వినోద్,రమేష్, కుమ్మరి వెంకటేష్,ఎం.డి హుస్సేన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో టీవీ చోరీ



పరిగి, జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి : వికారాబాద్ జిల్లా పరిగి మండలం హీర్యానాయక్ తాండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. తాళం విరగ్గొట్టి పాఠశాలలో ఉన్న ఎల్ఇడి టివి,సెట్ టాప్ బాక్స్ లను గుర్తుతెలియని దుండగులు అపహరించారు. ఉదయం పాఠశాల శుభ్రం చేసేందుకు వచ్చిన స్కావేంజర్ తాళం విరగ్గొట్టింది చూసి స్థానిక సర్పంచ్ కు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడి దృష్టికి తీసుకెళ్ళాడు. పాఠశాలలో చోరీ జరిగిందని గమనించిన టీచర్, సర్పంచ్ ఇద్దరు కలిసి పరిగి పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసారు. కరోనా సమయంలో పేద విద్యార్థులు చదువు నుండి దూరం కావొద్దనే ఉద్దేశ్యంతో సంవత్సరం క్రితం ఎంపి రంజిత్ రెడ్డి పరిగి నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీకి ఎల్ఇడి టీవీలను తన సొంత నిధులతో అందజేసారు. పేద విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టీవీని దొంగిలించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కేసును త్వరగా ఛేదించి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరారు.

## హరితహారం పనులను వేగవంతంగా చేయాలి



జన్నారం జూన్ 26 ప్రజా పాలన ప్రతినిధి : నాలుగవ విడత ప్రగతి శృతి వనం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పొంన్ కల్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జక్కు భూమేష్ అధికారులను కోరారు, శనివారం గ్రామ సభ నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామపంచాయతీ లో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని అలాగే ఇక ముందు జరగబోయే అభివృద్ధి పనులకు పలు తీర్మానాలు చేయడం జరిగిందన్నారు, ఈ గ్రామ సభలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు గంగన్న కదల నర్సయ్య అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శి జాలం సింగ్ బిల్ కలెక్టర్ కలీం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల పార్టీకి రాజీనామా



జన్నారం జూన్ 26 ప్రజా పాలన ప్రతినిధి : తెలంగాణ ప్రజల పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ లావుడియా సుదన్ లాల్ నాయక్ తెలంగాణ ప్రజల పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు, 2018 నుండి పార్టీలో పలు కార్యక్రమాలు చేపట్టానని వ్యక్తిగత కారణాల వల్ల తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు, త్వరలో తన అనుచరులతో చర్చించి భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని తెలిపారు,

# ప్రైవేటు పాఠశాలల దోపిడీపై నిరసన

శేరిలింగంపల్లి జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి:అసెంబ్లీ లో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని నిరసిస్తూ, జీవో నెం. 46 ను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ మండల విద్య అధికారి కార్యాలయంలో వినతి పత్రం సమర్పణలి దకరోనా కష్ట కాలంలో యావత్ జనజీవనం అతలాకుతలం అయింది. ఏడాదిన్నరగా అన్ని విధాలుగా చితికి పోయిన కుటుంబాలకు అధిక స్కూలు ఫీజులు మరో భయాన్ని కలిగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరానికి సంబంధించి జీఓ నెం. 46 ను జారీ చేసినప్పటికి ప్రైవేట్ విద్యా సంస్థలు ఏవీ ఆ జీవో కు అనుగుణంగా నడుచుకున్న దాఖలాలు లేవు. కావున ఇప్పటికైనా ప్రైవేట్ స్కూళ్ల అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించి, గత విద్యా సంవత్సరం మాదిరిగా కాకుండా ఈ విద్యా సంవత్సరంలో జీవో నెం. 46 ను పకడ్బందీగా అమలు చేసి 30 % ఫీజు ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు మండల విద్యా అధికారి కార్యాలయం లో వినతి పత్రం సమర్పించడం జరిగింది. అలాగే జీ వో ని అమలు చేయని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చి రెడ్డి ,జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్ గౌడ్ , మాట్లాడుతూ సుమారు 14 ఉన్నత, 43 ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు ఉన్న శేరిలింగంపల్లి నియోజికవర్గం లో ఐదు సంవత్సరాలుగా మండల విద్య అధికారి లేకపోవడం సిగ్గు చేటు అని, ప్రభుత్వానికి విద్య వ్యవస్థ పై ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు.

కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి అనిల్ గౌడ్ మూల గారు, అధికార ప్రతినిధి మారం వెంకట్ గారు, జిల్లా నాయకులు ఏకాంత్ గౌడ్, రవీందర్ రెడ్డి, వర ప్రసాద్, రాష్ట్ర దళిత మొర్చ అధికార ప్రతినిధి శ్రీమతి కాంచన కృష్ణ గారు, శేరిలింగంపల్లి డివిజన్ అధక్ష్యులు రాజు శెట్టి కురుమ, మాణిక్ రావు, గుడాల శ్రీధర్ రావు, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆంజనేయులు, చందా నగర్ కాంటెస్టేడ్ కార్పొరేటర్ కసిరెడ్డి సింధు రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, రాకేష్ ,

చినం సత్య నారాయణ, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కుమ్మరి జితేందర్, శివ గౌడ్, ఆనంద్, నీరటి చంద్ర మోహన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్య కుర్మ, దయాకర్, కౌసల్య, స్వాతి, ఎల్లేష్ కురుమ, ఈరు సిద్దు, రామకృష్ణ, విజేందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. అసెంబ్లీ లో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని నిరసిస్తూ, జీవో నెం. 46 ను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ మండల విద్య అధికారి కార్యాలయం లో వినతి పత్రం అందజేసారు. కరోనా కష్ట కాలంలో యావత్ జనజీవనం అతలాకుతలం అయింది. ఏడాదిన్నరగా అన్ని విధాలుగా చితికి పోయిన కుటుంబాలకు అధిక స్కూలు ఫీజులు మరో భయాన్ని కలిగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరానికి సంబంధించి జీఓ నెం. 46 ను జారీ చేసినప్పటికి ప్రైవేట్ విద్యా సంస్థలు ఏవీ ఆ జీవో కు అనుగుణంగా నడుచుకున్న దాఖలాలు లేవు. కావున ఇప్పటికైనా ప్రైవేట్ స్కూళ్ల అధిక ఫీజుల వసూళ్లను లిశేరిలింగంపల్లి అసెంబ్లీ లో ప్రైవేట్ పాఠశాలల దోపిడీని నిరసిస్తూ, జీవో నెం. 46 ను పకడ్బందీగా అమలు చేయాలని కోరుతూ మండల విద్య అధికారి కార్యాలయం లో వినతి పత్రం సమర్పణ

కరోనా కష్ట కాలంలో యావత్ జనజీవనం అతలాకుతలం అయింది. ఏడాదిన్నరగా అన్ని విధాలుగా చితికి పోయిన కుటుంబాలకు అధిక స్కూలు ఫీజులు మరో భయాన్ని కలిగిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం గత విద్యా సంవత్సరానికి సంబంధించి జీఓ నెం. 46 ను జారీ చేసినప్పటికి ప్రైవేట్ విద్యా సంస్థలు ఏవీ ఆ జీవో కు అనుగుణంగా నడుచుకున్న దాఖలాలు లేవు. కావున ఇప్పటికైనా ప్రైవేట్ స్కూళ్ల అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించి, గత విద్యా సంవత్సరం మాదిరిగా కాకుండా ఈ విద్యా సంవత్సరంలో జీవో నెం. 46 ను పకడ్బందీగా అమలు చేసి 30 % ఫీజు ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు మండల విద్యా అధికారి కార్యాలయం లో వినతి పత్రం సమర్పించడం జరిగింది. అలాగే జీ వో ని అమలు చేయని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చి రెడ్డి ,జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్ గౌడ్ ,

మాట్లాడుతూ సుమారు 14 ఉన్నత, 43 ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు ఉన్న శేరిలింగంపల్లి నియోజికవర్గం లో ఐదు సంవత్సరాలుగా మండల విద్య అధికారి లేకపోవడం సిగ్గు చేటు అని, ప్రభుత్వానికి విద్య వ్యవస్థ పై ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శి అనిల్ గౌడ్ మూల గారు, అధికార ప్రతినిధి మారం వెంకట్ గారు, జిల్లా నాయకులు ఏకాంత్ గౌడ్, రవీందర్ రెడ్డి, వర ప్రసాద్, రాష్ట్ర దళిత మొర్చ అధికార ప్రతినిధి శ్రీమతి కాంచన కృష్ణ, శేరిలింగంపల్లి డివిజన్ అధక్ష్యులు రాజు శెట్టి కురుమ, మాణిక్ రావు, గుడాల శ్రీధర్ రావు, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆంజనేయులు, చందా నగర్ కాంటెస్టేడ్ కార్పొరేటర్ కసిరెడ్డి సింధు రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, రాకేష్, చినం సత్య నారాయణ, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కుమ్మరి జితేందర్, శివ గౌడ్, ఆనంద్, నీరటి చంద్ర మోహన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్య కుర్మ, దయాకర్, కౌసల్య, స్వాతి, ఎల్లేష్ కురుమ, ఈరు సిద్దు, రామకృష్ణ, విజేందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు. గత విద్యా సంవత్సరం మాదిరిగా కాకుండా ఈ విద్యా సంవత్సరంలో జీవో నెం. 46 ను పకడ్బందీగా అమలు చేసి 30 % ఫీజు ను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఈరోజు శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు మండల విద్యా అధికారి కార్యాలయం లో వినతి పత్రం సమర్పించడం జరిగింది. అలాగే జీ వో ని అమలు చేయని యెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్, రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి బుచ్చి రెడ్డి ,జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి చింతకింది గోవర్ధన్ గౌడ్ ,మాట్లాడుతూ సుమారు 14 ఉన్నత, 43 ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు ఉన్న శేరిలింగంపల్లి నియోజికవర్గం లో ఐదు సంవత్సరాలుగా మండల విద్య అధికారి లేకపోవడం సిగ్గు చేటు అని, ప్రభుత్వానికి విద్య వ్యవస్థ పై ఎంత చిత్త శుద్ధి ఉందో అర్థం అవుతోందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్, జిల్లా బీజేపీ కార్యదర్శి అనిల్ గౌడ్ మూల, అధికార ప్రతినిధి మారం వెంకట్, జిల్లా నాయకులు ఏకాంత్ గౌడ్, రవీందర్ రెడ్డి, వర ప్రసాద్,



రాష్ట్ర దళిత మొర్చ అధికార ప్రతినిధి కాంచన కృష్ణ, శేరిలింగంపల్లి డివిజన్ అధక్ష్యులు రాజు శెట్టి కురుమ, మాణిక్ రావు, గుడాల శ్రీధర్ రావు, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆంజనేయులు, చందా నగర్ కాంటెస్టేడ్ కార్పొరేటర్ కసిరెడ్డి సింధు రెడ్డి, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, రాకేష్, చినం సత్య నారాయణ, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి కుమ్మరి జితేందర్, శివ గౌడ్, ఆనంద్, నీరటి చంద్ర మోహన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సత్య కుర్మ, దయాకర్, కౌసల్య, స్వాతి, ఎల్లేష్ కురుమ, ఈరు సిద్దు, రామకృష్ణ, విజేందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ కు బానిస కావద్దు

**రాష్ట్ర అధ్యక్షుడు,ఆరోగ్య హక్కు వేదిక రాజలింగు మోతె**



మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్25, ప్రజాపాలన :యువత మత్తుకు బానిస కావద్దని ఆరోగ్య హక్కు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు, అడ్వకేట్ రాజలింగు మోతె పేర్కొన్నారు. శనివారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మందమర్రి పట్టణంలో కరపత్రాల ద్వారా యువత కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అలౌకిక ఆనందాల కోసం యువత మత్తు పదార్థాల కు ఎడిక్ట్ అవుతున్నారన్నారు. వారి జీవితాలను నిర్వీర్యం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. వాటి వాడకం లో చిక్కుకుని మానసిక రోగులు గా మారుతున్నారని ఆయన తెలిపారు. యువత మత్తును వదిలి నైతికవిలువలతో జీవించాలని అన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య హక్కు వేదిక సభ్యులు మధు, రమేష్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ మంచిర్యాల నియోజకవర్గ కన్వీనర్ చీర్ల సత్యం,యువత తదితరులు పాల్గొన్నారు.


## గల్ఫ్ వెళ్లే కార్మికులకు కోవిడ్ టీకాలు వేయాలి



జన్నారం , జూన్ 26 , ప్రజా పాలన ప్రతినిధి : గల్ఫ్ వెళ్లే కార్మికులకు కోవిడ్ టీకాలు తప్పనిసరి అని ఇప్పటికే కొన్ని గల్ఫ్ దేశాలు ప్రకటనలు చేశాయని జన్నారం మండలం నుండి గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులు ఎక్కువగా ఉన్నందున వారికి కేవలం 28 రోజుల్లోనే 2 డోసుల టీకాలు వేయాలని కోరుతూ శనివారం ఎంపీడీవో ఎమ్మెస్ చో లకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు మల్లికార్జున్ తెలిపారు,

## దళిత ఆవేదన దీక్ష

మంచిర్యాల టౌన్,జూన్26,ప్రజాపాలన:హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన దళిత ఆవేదన దీక్షలో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గోమాసే మాట్లాడుతూ ,మరియమ్మ అనే పేద దళిత మహిళ ఒక దొంగతనం కేస్ లో కేవలం ఆరోపణల ఎదుర్కొంటున్నా దళిత మహిళ పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి, అమానుషంగా వ్యవహరించడం, చనిపోయేవిధంగా ఆమెను కొట్టడం ఆవేదన కలుగుతుంది. అని అన్నారు ఈ తెలంగాణ ప్రభుత్వ సీఎం కేసీఆర్ పోలీసులను సస్పెండ్ చేసి ఎక్స్‌గ్రేషియా, కుటుంబం లోని వ్యక్తి కి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాము అని చెప్పి చేతులు దులుపుకొన్నారు. అని మరియమ్మ పోయిన ప్రాణాలు తిరిగి వస్తాయా?అని తెలంగాణ ప్రభుత్వ సీఎం కేసీఆర్ ని నిలదీశారు.మరియమ్మ కేస్ లో హై కోర్టు జోక్యం చేసుకోవడం అభినందనీయం. సిట్టింగ్ జడ్జి తో సమగ్ర ఉన్నత స్థాయి విచారణ జరిపించాలి అని కోరారు.తెలంగాణ లో ఎస్ సి, ఎస్టి అట్రాసిటీ చట్టము పకడ్బందీగా అమలు కాకపోవడంతో ఈ ఘటనలు జరుగుతున్నాయి.ఎస్ సి, ఎస్టి అట్రాసిటీ చట్టము ను పకడ్బందీగా అమలు చేయాలిఅని కోరారు.హెూం మంత్రి, డీజీపీ లు మానవీయ కోణం లో స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీఆర్ఎస్ గడీల పాలనను బద్దలు కొడతాం

**బిజెపి లీడర్, మాజీ ఎంపీ, రాథోడ్ రమేష్**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 25(ప్రజా పాలన) : టిఆర్ఎస్ పార్టీ గడీల పాలనను బద్దలు కొట్టి కుటుంబ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎంపీ, బిజెపి నాయకుడు రాథోడ్ రమేష్ అన్నారు. బీజేపీలో చేరిన తర్వాత మొట్టమొదటి సారిగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మంత్రులు, ఎమ్మెల్యేలకు కూడా, సీఎం కేసీఆర్ ని కలవడానికి అపాయింట్మెంట్ దొరకని పరిస్థితులు ఉన్నాయని, ఎవరైనా సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా ప్రజల ముందుకు వెళ్తున్నాం అన్నారు. కాళేశ్వరం నీళ్ళు జిల్లాకు అందడం లేదని, మిషన్ భగీరథ అంటూ పాత పైపు లకే కనెక్షన్లు ఇచ్చారని, పాత ట్యాంకులకే రంగులు వేసి బిల్లులు దండుకున్నారని ఆరోపించారు. జిల్లాలో ఇప్పటివరకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు పూర్తి కాలేదని విమర్శించారు. ఈ సందర్భంగా నాయకులు రాథోడ్ రమేష్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు, ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి సతీష్ బాబు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సుచిత్, ప్రధాన కార్యదర్శి సప్త శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు ఈదుల వాడ గణేష్, వేణుగోపాల్, శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## కరోనాతో మృతి చెందిన సింగరేణి కార్మికులకు, నగదు పరిహారం చెల్లించాలి:సంజయ్ కుమార్ టి ఎన్ టి యు సి



బెల్లంపల్లి జూన్ 26 ప్రజాపాలన ప్రతినిధి :కరోనాతో మృతిచెందిన సింగరేణి కార్మికులకు 50 లక్షలు రిటైర్డ్ కార్మికులకు 25 లక్షలు కాంట్రాక్టు కార్మికులకు 10 లక్షల పరిహారం చెల్లించాలని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం నాడు కాసిపేట గని వద్ద నిర్వహించిన ద్వారా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు 40 వేల రూపాయలు తీసుకుని హెల్త్ కార్డులు ఇచ్చారే కానీ ఆ కార్డు తీసుకొని పోతే ప్రైవేట్ ఆస్పత్రుల వారు పట్టించుకోవడంలేదని వారికి ఇచ్చి లాభమేంటి అని ఆయన ప్రశ్నించారు, ఇదిలా ఉండగా సింగరేణి కార్మికుల ఆరోగ్య పరిరక్షణ కోసం సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తామని చెప్పడమే గానీ అమలు చేయడం లేదని అన్నారు. సింగరేణిలో విధులు నిర్వహిస్తూ కరోనాతో మృతి చెందిన కార్మికులకు,రిటైర్డ్ కార్మికులకు మరియు కాంట్రాక్టు కార్మికులకు సింగరేణి యాజమాన్యం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించి కరోనాతో మృతి చెందిన కార్మికులకు రూ.50 లక్షలు రిటైర్డ్ కార్మికులకు మరియ కాంట్రాక్టు కార్మికులకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇన్నేళ్లుగా సింగరేణికి ఎనలేని సేవలు అందించి పదవీ విరమణ పొందిన రిటైర్డ్ కార్మికులకు ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వైద్యం అందించలేదని ఇది తీరని అన్యాయం అన్నారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు మని రాంసింగ్ ,రామగిరి కృష్ణ, సి హెచ్ ప్రకాశ్, కాసర్ల వెంకటేష్, వాసాల సాగర్, తదితరులు పాల్గొన్నారు


ప్రజాపాలన


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| శైలజ | - | శేర్లింగంపల్లి | - | 8919627871 |
| సత్య కిషోర్ | - | సిద్దిపేట | - | 6309723472 |
| సిహెచ్.ఆంజనేయులు | - | పరిగి | - | 966410714 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492417684 |
| బోడ మమత | - | జగిత్యాల | - | 9491127684 |
| ఓవి.దుర్గారావు | - | భద్రాద్రి కొత్తగూడెం | - | 9581872881 |
| జె.రాంబాబు | - | అశ్వరరావుపేట | - | 9505678245 |
| బి.శ్రీకాంత్ | - | భద్రాచలం | - | 9398430470 |
| సి.సుధీర్‌కుమార్ | - | సుజాతనగర్ | - | 9701992529 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేదు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టివిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| కె.సత్యం | - | పటాన్‌చెరు | - | 9866500289 |

# జాతీయ మానవ హక్కుల కమిషన్

## బిసి నోట్‌బుక్



విభాగము - 20

### భారత రాజ్యాంగం ఆర్టికల్ 368 రాజ్యాంగ సవరణ - పార్లమెంట్ అధికారాలు

**పరిచయం:**

368వ ప్రకరణ భారత రాజ్యాంగ సవరణ విధానం గురించి వివరిస్తుంది. ఈ ఆర్టికల్ గురించి, దాని ప్రాముఖ్యత గురించి తెలుసుకునేముందు ఈ ఆర్టికల్‌లోని అంశాల గురించి తెలుసుకుందాం.

**ఆర్టికల్ 368:**
**రాజ్యాంగ సవరణకు పార్లమెంట్ అనుసరించవలసిన కార్యవిధానం**

1) రాజ్యాంగంలో ఏమి పేర్కొనబడినప్పటికీ, ఈ రాజ్యాంగంలోని ఏ అంశాన్నైనా సవరించే, లేక మార్పు చేసే లేక తొలగించు రాజ్యాంగబద్ధమైన అధికారం పార్లమెంటుకు ఉంటుంది. రాజ్యాంగ సవరణ విధానం ఈ క్రింద ఉదహరింపబడిన విధంగా ఉంటుంది.

2) రాజ్యాంగ సవరణలు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభలో గానీ, రాజ్యసభలో గానీ మాత్రమే ప్రవేశపెట్టవలెను. ఆ బిల్లును సభకు హాజరైన వారిలో మూడింట రెండు వంతుల మంది ఆమొదించాలి. ఆ విధంగా ఆమోదించిన వారి సంఖ్య సభ మొత్తం సభ్యుల సంఖ్యలో కన్నా ఎక్కువగా ఉండవలెను. లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ ఇదే విధంగా ఆమోదింపవలెను. (by a majority of the total membership of that house and by a majority of not less than two thirds of the members of that house present and voting). ఆ విధంగా రెండు సభలు ఆమోదించిన తరువాత ఆ బిల్లును రాష్ట్రపతికి పంపాలి. రాష్ట్రపతి ఆ బిల్లును తప్పనిసరిగా ఆమోదించాలి. (shall give his assent). అప్పుడు బిల్లులో ఉదహరింపబడిన విధంగా రాజ్యాంగం సవరింపబడుతుంది. అదే సందర్భంలో ఈ క్రింది అంశాలకు సంబంధించి రాజ్యాంగ సవరణ చేయవలసి వచ్చినప్పుడు అందుకు సంబంధించిన బిల్లును పార్లమెంటు ఆమోదంతో పాటు భారతదేశంలోని సగం కన్నా ఎక్కువ రాష్ట్రాల శాసన సభలు కూడా ఆమోదించాలి. ఆ తరువాత మాత్రమే ఆ బిల్లును రాష్ట్రపతి ఆమోదానికి పంపాలి.

ఎ) 54, 55, 73, 162, 241, లేక 279-ఎ ఆర్టికల్స్ సవరణ (లేక)

బి) 5వ విభాగంలోని నాల్గవ అధ్యాయం లేక 6వ విభాగంలోని 5వ అధ్యాయం లేక తొమ్మిదవ విభాగంలోని మొదటి అధ్యాయాల్లో సవరణ

సి) ఏడవ షెడ్యూలులోని ఏ జాబితానైనా సవరించుట (లేక)

డి) రాష్ట్రాలకు పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశాల సవరణ.

ఇ) ఈ ఆర్టికల్‌లోని అంశాలను సవరించుట.

3) ఈ ఆర్టికల్ క్రింద చేసే సవరణలకు 13వ ఆర్టికల్‌లోని నిబంధనలు వర్తించవు.

4) ఈ రాజ్యాంగపు మూడవ విభాగంలోని ప్రాథమిక హక్కులకు సంబంధించిన ఆర్టికల్స్‌తో సహా ఈ ఆర్టికల్ క్రింద చేయబడిన రాజ్యాంగ సవరణలను ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించరాదు. (ఆ సవరణలు 1976లో చేయబడిన 42వ రాజ్యాంగ సవరణకు ముందు చేయబడినా, తర్వాత చేయబడినా ఈ క్లాజు వర్తిస్తుంది.

5) ఈ ఆర్టికల్ క్రింద రాజ్యాంగంలోని నిబంధనలను పార్లమెంటు ఎప్పుడైనా సవరించవచ్చు. మార్చవచ్చు. తొలగించవచ్చు. (there shall be no limitation)

**368వ ఆర్టికల్ - వ్యాఖ్యానం - వివరణ:**

భారత రాజ్యాంగంలో 20వ భాగంలో రాజ్యాంగ సవరణ విధానం గురించి పేర్కొనడం జరిగింది. ఈ భాగంలో ఉన్నది. ఒకే ఒక ఆర్టికల్. అది ఆర్టికల్ 368. కానీ ఈ ఆర్టికల్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉంది. దీని గురించి తెలుసుకోవడం అవసరం. ఈ 368వ ఆర్టికల్ ప్రకారం పేర్కొనబడిన సవరణలు రెండు. ఇంతేకాక, ఇంకొక విధానం కూడా ఉంది. ఇది పార్లమెంట్ వినియోగించే సాధారణ శాసనాలకు గల పద్ధతి, రాజ్యాంగ పరిభాషలో దీనిని 'రాజ్యాంగ సవరణ' అని పేర్కొనక పోయినప్పటికీ, సాధారణ పరిభాషలో దీనిని రాజ్యాంగ సవరణ అని అంటారు. ఈ కారణంగా రాజ్యాంగ సవరణకు మూడు పద్ధతులున్నాయని అంటారు.

ప్రతి రాజ్యాంగానికి సవరణ అవసరం. ఈ కారణంగా ప్రతి రాజ్యాంగంలో ఒక సవరణ విధానం ఉంటుంది. ఈ సవరణ విధానం తేలికగా ఉంటే, దానిని అదృఢ కఠినంగా ఉంటే దానిని దృఢ రాజ్యాంగం అంటారు. బ్రిటీష్ రాజ్యాంగం అదృఢ రాజ్యాంగానికి, అమెరికా రాజ్యాంగం దృఢ రాజ్యాంగానికి మంచి ఉదాహరణలుగా పేర్కొనడం జరిగింది. కొన్ని చారిత్రక కారణాల వలన మన రాజ్యాంగ నిర్మాతలు మద్యే మార్గాన్ని ఏర్పరిచాయి. ఈ కారణంగా మన రాజ్యాంగాన్ని దృఢ - అదృఢ రాజ్యాంగం అంటారు. ఈ కారణంగా మూడు పద్ధతులు ఏర్పడ్డాయి అవి:

**ఎ సాధారణ పద్ధతి:**

పార్లమెంట్‌లో సాధారణ మెజారిటీ ద్వారా రాజ్యాంగంలోని కొన్ని అంశాలని సవరించవచ్చు. సాధారణ బిల్లుని ఆమోదించే పద్ధతి ప్రకారమే ఈ సవరణ పద్ధతి కూడా ఉంటుంది. ఈ పద్ధతి రాజ్యాంగ సవరణకోసం ప్రత్యేకించిన 368వ ఆర్టికల్‌లో లేదు. కాబట్టి ఈ పద్ధతి "సాంకేతికంగా" రాజ్యాంగ సవరణకాదని పేర్కొనడం జరిగింది. కానీ, సాధారణంగా దీన్ని రాజ్యాంగ సవరణ అని పేర్కొనవచ్చునని ఆచార్య అవస్తీ పేర్కొన్నారు. గ్రాన్విల్ ఆస్టిన్ ప్రకారం రాజ్యాంగంలో సుమారు 22 ఆర్టికల్స్‌లలో ఈ 'సాధారణ పద్ధతి' ఉంది. ఈ పద్ధతి ప్రకారం సవరణ ప్రక్రియ ఈ కింది విధంగా ఉంటుంది.

ఎ) సవరింపదగిన అంశానికి సంబంధించిన బిల్లుని పార్లమెంట్‌లో ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు.

బి) రెండు సభలలో సాధారణ మెజారిటీ ప్రకారం ఆ బిల్లు ఆమోదం పొందాలి.

సి) రెండు సభలు ఆమోదించిన తరవాత ఆ బిల్లు రాష్ట్రపతి సమ్మతి పొందిన తరవాత ఆ బిల్లు చట్టం అవుతుంది.

ఈ పద్ధతి ప్రకారం రాజ్యాంగంలోని అనేక అంశాలు సవరింపబడతాయి. ఉదా: కొత్త రాష్ట్రాల ఏర్పాటు - పౌరసత్వ విషయాలు, పార్లమెంట్‌లో కోరం నిబంధనలు, మంత్రుల జీతభత్యాలు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య నిర్ణయం, రాష్ట్ర విధాన మండలి ఏర్పాటు మొదలైనవి.

**బి) పాక్షిక దృఢ పద్ధతి:**

పార్లమెంట్ ప్రత్యేక మెజారిటీ ద్వారా జరిగే సవరణ పద్ధతి ఇది. ఈ పద్ధతి ప్రకారం (368వ ఆర్టికల్‌లో పేర్కొన్న కొన్ని ప్రత్యేక అంశాలు తప్ప) రాజ్యాంగంలోని అనేక అంశాలని పార్లమెంట్ ప్రత్యేక మెజారిటీ పద్ధతి ప్రకారం సవరించవచ్చు. ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు వంటి అనేక అంశాలు ఈ పద్ధతి ద్వారా సవరించవచ్చు. ఈ సవరణ ప్రక్రియ ఈ కింది విధంగా ఉంటుంది.

1. రాజ్యాంగ సవరణకు సంబంధించిన బిల్లుని ఏ సభలోనైనా ప్రవేశ పెట్టవచ్చు.
2. పార్లమెంట్‌లో రెండు సభలు విడివిడిగా
   1) మొత్తం సభలోని మెజారిటీ సభ్యులు
   2) హాజరై, ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యులలో 2/3 మంది సభ్యులు ఈ బిల్లుని ఆమోదించాలి. (రెండు సభలు ఆమోదించాలి. సంయుక్త సమావేశం లేదు).
3. రాష్ట్రపతి సమ్మతి పొందిన తరువాత అది రాజ్యాంగ సవరణ చట్టంగా మారుతుంది.

(గమనిక: ఈ పద్ధతి విధానం రాజ్యాంగ సవరణకు సంబంధించిన 368వ ఆర్టికల్‌లో ఉంది.)

**సి) దృఢపద్ధతి:**

ఈ పద్ధతి కూడా "రాజ్యాంగ సవరణకు సంబంధించిన 368వ ఆర్టికల్‌లో" ఉంది. ఈ ఆర్టికల్‌లో కొన్ని అంశాలని ప్రత్యేకంగా పేర్కొని వాటి సవరణకు ఈ కింది పద్ధతి పేర్కొనడం జరిగింది.

1) రాజ్యాంగ సవరణకు సంబంధించిన బిల్లుని ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు.

2) పార్లమెంట్‌లోని రెండు సభలు విడివిడిగా 1) మొత్తం సభలోని మెజారిటీ సభ్యులు, 2) మాజరై ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యులలో 2/3 మంది సభ్యులు ఈ బిల్లుని ఆమోదించాలి. (సంయుక్త సమావేశం లేదు.)

3) పార్లమెంట్ ఆమోదించిన ఈ బిల్లు కనీసం సగం రాష్ట్రాల శాసనసభల ఆమోదాన్ని పొందాలి.

4) రాష్ట్రపతి సమ్మతి పొందిన తరవాత ఈ బిల్లు రాజ్యాంగ సవరణ చట్టం అవుతుంది.

ఈ పద్ధతి ప్రకారం సవరించే అంశాలని 368వ ఆర్టికల్ నిర్దిష్టంగా పేర్కొనడం జరిగింది. వాటిలో కొన్ని రాష్ట్రపతి ఎన్నిక, కేంద్ర, రాష్ట్ర కార్యనిర్వాహక అధికార విస్తృతి, సుప్రీంకోర్టు, హైకోర్టుల అంశాలు, కేంద్ర, రాష్ట్ర సంబందాలు, రాజ్యాంగ సవరణ పద్ధతి మొదలైనవి. ఈ విధంగా భారత రాజ్యాంగ సవరణ విధానంలో మూడు పద్ధతులు ఉన్నాయి. అనేక రాజకీయ కారణాల వల్ల భారత రాజ్యాంగాశ్రీనికి 100కి పైగా సవరణలు జరిగాయి. అంటే ఆచరణలో భారత రాజ్యాంగం చాలా అదృఢంగాఉందని చెప్పవచ్చు. 2019 నాటికి 103 రాజ్యాంగ సవరణలు జరిగాయి).

రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంట్‌కి ఉన్నప్పటికీ ఆ సవరణ రాజ్యాంగ మౌలిక స్వరూపానికి భంగం జరగరాదని సుప్రీంకోర్టు 1973లో కేశవానంద భారతి కేసులో తీర్పు చెప్పింది.

(తరువాయి భాగం వచ్చే సంచికలో)

## వ్యవసాయాన్ని కాపాడండి-ప్రజాస్వామ్యాన్ని రక్షించండి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. జూన్ 26, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో అత్యవసర పరిస్థితి ప్రకటించి పౌర స్వేచ్ఛ ను రద్దు చేసి 42సంవత్సరాలు పూర్తఅయిన సందర్భంగా ప్రస్తుత మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అప్రకటిత ఎమర్జెన్సీ ఫాసిస్టు విధానాలు రైతు ఉద్యమం వెడల అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా రైతుల ఉద్యమం ప్రారంభమై 7 నెలలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని %రా × ఖ రా జ జ% పిలుపులో భాగంగా ఈ రొజు కొత్తగూడెం కలెక్టర్ కార్యలయం ముందు దర్నా.వినతిపత్రం వామపక్ష పార్టిల ప్రజా సంఘాల అద్వర్యం లోనిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్ష,ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ మ్డెడి ప్రభుత్వం అత్యంత నిరంకుశం గా వ్యవహారిస్తుందని.ప్రశినించె గొంతులను అరెస్టులు చెస్తు హానిసి వెస్తుందని అత్యంత ప్రమాదకరమ్తెన %దీభూ% విదాలకు వ్యతిరెఖంగా పెద్ధ ఏత్తున ఉద్యమాలు చెయాలని అనారు.దెశానికి అన్నం పెట్టె రైతన్నలపట్ల ప్రభుత్వ నిరంకుశ వైకరి విడనాడి రైతును నష్ట పరిచె మ్డుడు నల్ల చట్టాలను వెంటనె రద్దు చెయాలని డిమాండ్ చెశారు. నిత్యవసర వస్తులు.డిజిల్ .పిట్రొల్ .గ్యాస్ ధరలను పెంచుత్ను సామన్య ప్రజానికం పై బారం మొపు తునారని మండి పడ్డారు.పెంచిన ధరలను వెంటనె తగ్గించాలని డిమాండ్ చెశారు.ఈ కార్యక్రమం లో %జూఆ%.ప్రజా సంఘా నాయకులువై,శ్రీనువాస్ రేడ్డి,గుత్తుల సత్యనారాయణ.జమల్లయ్య.విరస్వామి.రత్నకూమారి.%జూవీ% ప్రజాసంఘాల నాయకులు మాచ్చ వెంకటేశ్వర్లు.ఏజె.రమేష్ కె.శ్రీదర్ .భుక్య రమేష్ .%జూ×.మీూ% న్యూడెమ్డెక్రసీ ప్రజాసంఘాల నాయకులు మాచర్ల సత్యం,యన్ .సంజీవ్ ,అమర్లపుడి రాము,పి,సతీష్ ,కిశోర్ .%ఎజూఅ.ఎశ్రీ%.న్యూడెమ్డెక్రసీ ప్రజాసంఘాల నాయకులు యల్ .విశ్వనాధం,జె.సీతారామయ్య.అశోక్ .హాళిముద్దిన్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొనారు.

## కరోనా బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



అశ్వరావుపేట ప్రజా పాలన ప్రతినిధి :అశ్వారావుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే ఆదేశానుసారం మండలంలో పలు గ్రామాలలో ఎంపిపి అధ్వర్యంలో నిత్యావసర సరుకులు కోడిగుడ్లు పంపిణీ మండలంలోని రామన్నగూడెం, మళ్ళాయి గూడెం,అనంతరం, గాండ్లగుడెం గ్రామ పంచాయతీలలో కరోనా వచ్చి హెూం ఐసోలేషన్ లో వున్న వారికి అలాగే పంచాయితీ పారిశుధ్య కార్మికుల కి, ఆశ వర్కర్లకి నిత్యావసర సరుకులు ఎమ్మెల్యే గారి ఆదేశానుసారం పేపర్ బోర్డ్ వారి సౌజన్యంతో అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి అధ్వర్యంలో నిత్యావసర సరుకులు, కోడిగుడ్లు పంపిణీ చేయడం జరిగింది, శ్రీరామమూర్తి మాట్లాడుతూ కరోనా వచ్చిన వారికి ధైర్యం చెప్పి ఈ కరోనా మహమ్మారి త్వరగా పోవాలని అందరు సంతోషంగా వుండాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నాను అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు, సర్పంచ్ లు రాజశేఖర్, స్వరూపా,కమయ్య,చిలకమ్మ, ఉప సర్పంచ్ నాగేంద్ర, బాన్ను,ఎంపీటీసీలు కుమారి,నియోజక వర్గ నాయకులు మోహన్ రెడ్డి, లాలూ, పార్టి ముఖ్యనాయకులు,ఆయా గ్రామ పంచాయతీ సెక్రటరీ లు, ఆశ వర్కర్లు, పంచాయితీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలను బెల్లంపెల్లి లోనే నిర్మించాలి:ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి జూన్ 26 ప్రజా పాలన ప్రతినిధి:ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంచిర్యాల జిల్లాకు కేటాయించిన మెడికల్ కళాశాలను బెల్లంపల్లిలోనే నిర్మించాలని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహమ్మద్ అలీ, తెలంగాణ రాష్ట్ర ఎస్ సి సంక్షేమ శాఖామాత్యులు శ్రీ కొప్పుల ఈశ్వర్లను శనివారం నాడు కలని వినతిపత్రం అందచేసినట్లు బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రులతో మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ఏర్పాటు కొరకు బెల్లంపల్లి పట్టణంలో అన్ని రకాల వనరులు ఉన్నాయని, మరియు బెల్లంపల్లి పట్టణం ఆసిఫాబాద్ మంచిర్యాల రెండు జిల్లాల నడుమ ప్రజలకు రవాణాపరంగా మరియు వైద్య సేవలపరంగా ప్రజలకు అనువుగా ఉంటుందని కావున మెడికల్ కాలేజీ బెల్లంపల్లిలోనే ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిపారు. వారు సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు పోతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ శ్వేత-శ్రీధర్, వైస్ చైర్మన్ సుదర్శన్, బెల్లంపల్లి పట్టణ తెరాస పార్టీ అధ్యక్షుడు బొడ్డు నారాయణ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు జి, రాయలింగు, కృష్ణ, రాములు నాయక్, కో ఆప్షన్ సభ్యులు వెంకటేష్, తెరాస పార్టీ సీనియర్ నాయకులు శంకర్ సింగ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.


## రేపటి నుండి అన్నీ రకాల వ్యాపారస్తులకు వ్యాక్సినేషన్- ఎంపీపీ:

అశ్వరావుపేట ప్రజా పాలన ప్రతినిధిబీఅశ్వారావుపేట మండలంలోని ఆన్ని రకాల వ్యాపారస్తులకు రేపటి నుండి మండలంలోని ఆన్ని రకాల వ్యాపారస్తులకు ప్రభుత్వ వైద్య శాలలో వ్యాక్సిన్ వేయబడును అని ,కావున ప్రతీ ఒక్కరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోని కరోనా రాకర్స్ నుంచి ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలని ఎంపీపీ మండల వ్యాపారస్తులకు కోరారు .



## కోట్లు ఖర్చు చేసి కొన్న క్రేజీ ప్రాజెక్ట్స్..

# అదే స్థాయిలో క్రేజ్ తెచ్చిపెట్టేనా..?





టాలీవుడ్ లో ప్రస్తుతం డజనుకు పైగా క్రేజీ ప్రాజెక్ట్స్ నిర్మాణంలో ఉన్నాయి. ఈ సినిమాల థియేట్రికల్ రైట్స్ తో పాటుగా ఎలక్ట్రానిక్ - డిజిటల్ - శాటిలైట్ హక్కులకు తీవ్ర పోటీ ఏర్పడింది. ఈ క్రమంలో ప్రముఖ టెలివిజన్ ఛానల్ 'స్టార్ మా' వారు తొమ్మిది భారీ సినిమాల శాటిలైట్ రైట్స్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. ఇంతకు ముందెన్నడూ లేని విధంగా 'స్టార్ మా' మీ అందరినీ ఎంటర్టైన్ చేయబోతోంది అంటూ సోషల్ మీడియాలో ఓ వీడియోని రిలీజ్ చేసింది. 'స్టార్ మా' ప్రకటించిన సినిమాలలో నందమూరి బాలకృష్ణ - బోయపాటి శ్రీను కాంబోలో రూపొందుతోన్న హ్యాట్రిక్ మూవీ 'అఖండ'.. సుకుమార్ - అల్లు అర్జున్ కలయికలో తెరకెక్కుతోన్న మూడో సినిమా 'పుష్ప'.. రవితేజ - రమేష్ వర్మ కాంబినేషన్ వస్తున్న 'ఖిలాడి'.. నితిన్ - మేర్లపాక గాంధీ కలిసి చేస్తున్న 'మ్యాస్ట్రో'.. అక్కినేని నాగచైతన్య - శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో రూపొందున్న 'లవ్ స్టోరీ' సినిమాలు ఉన్నాయి. అలానే అఖిల్ అక్కినేని - బొమ్మరిల్లు భాస్కర్ కలయికలో రూపొందనున్న 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్'.. నాని - శివ నిర్వాణ 'టక్ జగదీష్'.. మహేష్ బాబు - పరశురామ్ పెట్లా కాంబినేషన్ లో తెరకెక్కుతున్న 'సర్కారు వారి పాట'.. ఎన్టీఆర్ - రామ్ చరణ్ లతో రాజమౌళి తెరకెక్కిస్తున్న 'ఆర్.ఆర్.ఆర్' చిత్రాలను సొంతం చేసుకున్నట్లు స్టార్ మా వెల్లడించింది. ఈ క్రేజీ ప్రాజెక్ట్స్ శాటిలైట్ రైట్స్ కోసం భారీగానే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. మరి కోట్లకు కోట్లు పెట్టి కొన్న ఈ సినిమాలు అదే స్థాయిలో క్రేజ్ తెచ్చిపెడతాయో లేదో చూడాలి. ఇకపోతే 'కేజీఎఫ్ 1' సినిమా రైట్స్ తీసుకున్న స్టార్ మా వారు.. 'కేజీఎఫ్ చాప్టర్ 2' శాటిలైట్ హక్కులు దక్కించుకోలేకపోయారని టాక్. వీటిని 'జీ' గ్రూప్ సొంతం చేసుకుందని అంటున్నారు. ఇక ప్రభాస్ ప్రస్తుతం నటిస్తున్న 'రాధే శ్యామ్' 'సలార్' 'ఆదిపురుష్'.. పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరి హర వీరమల్లు' 'ఏకే' రీమేక్.. 'ఎఫ్ 3' 'లైగర్' 'మేజర్' 'నారప్ప' 'విరాటపర్వం' 'ఆచార్య' వంటి సినిమాల రైట్స్ ఎవరు దక్కించుకుంటారో చూడాలి.

# దిల్లీ డాక్టర్ గారి కూతురు వేడెక్కించే భంగిమ



దిల్లీ డాక్టర్ గారి కుమార్తె సౌందర్య శర్మ యాక్టర్ అయ్యింది మొదలు అగ్గిరాజేసే ఫోటోషూట్ విన్యాసాలతో నిరంతరం మీడియా హెడ్ లైన్స్ లో నానుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో సౌందర్య ఫోటోషూట్ల వెల్లువ యూత్ లో భారీ ఫాలోయింగ్ తెస్తోంది. ఇక డాక్టర్ కుమార్తె అయినా కానీ నటనా రంగంపై తనకు ఎంత పెద్ద క్రష్ ఉందో తన ప్యాషన్ చెప్పకనే చెబుతోంది. సౌందర్య శర్మ ఇప్పటికే బాలీవుడ్ తో పాటు హాలీవుడ్ లోనూ పాపులరైంది. ఇటీవల రిలీజైన బ్లాక్ బస్టర్ హాలీవుడ్ మూవీ %--%వండర్ ఉమెన్%--% సీక్వెల్లో నటించి అందరి దృష్టిని తనవైపు తిప్పేసుకుంది అంటే తన ట్రయల్స్ ఏ రేంజులో ఉంటాయో అర్థం చేసుకోవచ్చు. ఇక తాజాగా ట్రెండింగ్ లో ఉన్న వెబ్ సిరీస్ లపైనా ఈ అమ్మడి కన్ను పడింది. ఇటీవల రక్తంచల్ సిరీస్ లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. ప్రస్తుతం రెండు వెబ్ షోల షూటింగ్ లు చేస్తోంది. మహమ్మారీ సెకండ్ వేవ్ అనంతరం ఇవి తిరిగి ప్రారంభమయ్యాయి. రక్తంచల్ రెండవ సీజన్లో 80 శాతం షూటింగ్ పూర్తి చేసింది. తాను నటించిన ఓ సినిమా రిలీజ్ కి రావాల్సి ఉండగా.. వేరొక చిత్రానికి ఇటీవల సంతకం చేసిందట. తాజాగా సౌందర్య శర్మ హాట్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారింది. బ్లాక్ టాప్ .. బ్లూ డెనిమ్ నిక్కరులో సౌందర్య చిద్విలాసంగా ఫోజులిచ్చింది. బ్లూ డెనిమ్ కి 50 పర్సంట్ లోదుస్తుల కలరింగ్ ఇవ్వడం మరో హైలైట్ అనుకుంటే... సౌందర్య అలా స్వేచ్ఛగా హాటెస్ట్ భంగిమలో కనిపించడం మరింత హీట్ పెంచేస్తోంది. ప్రస్తుతం ఈ ఫోటో వెబ్ లో సునామీలా మారింది. డాక్టర్ గారి కూతురి డేర్ డెవిల్ స్టంట్స్ కిరాక్ పుట్టిస్తున్నాయంటూ కితాబిచ్చేస్తోంది యువతరం.

# ఊహకు అందనంత ప్రత్యేకంగా ఉండబోతుందట!




ఒకప్పుడు హాలీవుడ్ కే పరిమితం అయిన సూపర్ మ్యాన్.. సూపర్ పవర్ సినిమా లను ఇండియన్ ప్రేక్షకుల ముందుకు క్రిష్ తో తీసుకు వచ్చిన ఘనత హృతిక్ రోషన్ కు దక్కింది అనడంలో సందేహం లేదు. రాకేష్ రోహన్ దర్శకత్వంలో వచ్చిన క్రిష్ సినిమా కు మంచి రెస్పాన్స్ వచ్చింది. దాంతో హాలీవుడ్ తరహాలో క్రిష్ కు వరుసగా ఫ్రాంచైజీ సిరీస్ లను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే మూడు క్రిష్ లు వచ్చాయి. మూడు కూడా మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇక నాల్గవ క్రిష్ కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. క్రిష్ నాల్గవ పార్ట్ ఏర్పాట్లు జరుగుతున్నాయి... షూటింగ్ కు ఏర్పాట్లు చేస్తున్నామని దర్శకుడు రాకేష్ రోహాన్ చెప్పిన కొన్నాళ్లకే కరోనా వల్ల మొత్తం ప్రాజెక్ట్ అటకెక్కింది. ఎట్టకేలకు మళ్లీ క్రిష్ 4 కు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. ఈ సమయంలోనే సినిమాకు సంబంధించిన ఆసక్తికర విషయం ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. క్రిష్ మొదటి పార్ట్ లో జాదూ క్యారెక్టర్ చాలా కీలకంగా కనిపిస్తుంది. ఆ తర్వాత మళ్లీ జాదూ ను చూసిందే లేదు. మళ్లీ నాల్గవ పార్ట్ లో జాదూ క్యారెక్టర్ ను చూపించబోతున్నట్లుగా సమాచారం అందుతోంది. ఇక ఈ సినిమా కథ గురించి ఇప్పటికే బాలీవుడ్ మీడియా వర్గాల్లో చర్చ జరుగుతోంది. హీరో తయారు చేసిన ఒక మెషన్ తో భవిష్యత్తు కాలానికి వెళ్లడంతో పాటు గడచిపోయిన కాలం లోకి కూడా వెళ్లే అవకాశం ఉంటుందట. ఆ మిషన్ ను దక్కించుకునేందుకు విలన్స్ చేసే ప్రయత్నం.. దాన్ని క్రిష్ ఎలా తిప్పి కొట్టాడు అనేది సినిమా కథగా చెబుతున్నారు. సినిమా లోని సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయని.. కనీసం ఊహకు కూడా అంతనంత అద్భుతంగా దర్శకుడు రూపొందించబోతున్నట్లుగా చెబుతున్నారు. ఇందులో జాదు పాత్ర ఎలా ఉంటుంది అనేది చూడాలి.

# మెగా మూవీకి 12రోజులే మిగిలి ఉందట..!



మెగాస్టార్ చిరంజీవి ప్రధానపాత్రలో స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం ఆచార్య. ఈ సినిమా పై మెగా అభిమానులు భారీ అంచనాలే పెట్టుకున్నారు. ఎందుకంటే సినిమా చాలా డిఫరెంట్ కంటెంట్ తో రాబోతుంది. ఇదివరకటిలా కాకుండా కొరటాల శివ రైటింగ్ కాబట్టి అంచనాలు నెలకొన్నాయి. కొరటాల తన మొదటి సినిమా మిర్చి నుండి కూడా డిఫరెంట్ కంటెంట్ తో ప్రేక్షకులకు కొత్త సినిమాలు చూపిస్తున్నాడు. అయితే ప్రస్తుతం ఆచార్య షూటింగ్ చివరి దశలో ఉన్న సంగతి తెలిసిందే. ఎప్పుడెప్పుడు సినిమా కంప్లీట్ అవుతుందా అని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా.. సినిమా షూటింగ్ కేవలం 12రోజులు మాత్రమే మిగిలి ఉందని క్లారిటీ ఇచ్చాడు డైరెక్టర్. మరి ఎన్నడూ లేనిది రోజులతో సహా చెప్పేశాడంటే విషయం ఏమై ఉంటుందని ఆలోచనలో పడ్డారు. కానీ ఇంతలోనే తాను సోషల్ మీడియాకు కొంతకాలం దూరంగా ఉండబోతున్నట్లు పోస్ట్ పెట్టి షాకిచ్చాడు. కానీ దానికి కారణం కూడా లేకపోలేదు. ప్రస్తుతం ఆచార్య - ఎన్టీఆర్ 30వ సినిమాలతో బిజీ కారణంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్నాడని ఇండస్ట్రీలో కథనాలు వెలువడుతున్నాయి. అలాగే ప్రస్తుతం ఆచార్య పోస్ట్ ప్రొడక్షన్స్ కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. మరోవైపు ఎన్టీఆర్ సినిమా ప్రీ-ప్రొడక్షన్స్ తో బిజీ అయిపోయాడు. సో అందుకే సోషల్ మీడియాకు దూరంగా ఉండబోతున్నట్లు టాక్. కానీ మీడియా ఫ్రెండ్స్ ద్వారా అభిమానులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పుకొచ్చాడు. మనం దూరంగా ఉండొచ్చేమో కానీ మన బంధం ఎప్పుడు ఇలాగే ఉంటుందని రాసుకొచ్చాడు కొరటాల. ఇదిలా ఉండగా.. ఆచార్య సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్ కాగా.. రాంచరణ్ - పూజాహెగ్డే కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ భారీ యాక్షన్ సినిమాను నిరంజన్ రెడ్డి - రాంచరణ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 12ఏళ్ల తర్వాత మణిశర్మ మెగాస్టార్ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. చూడాలి మరి త్వరలోనే ఆచార్య రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తారేమో. కానీ పనికి మాత్రం ఫ్యాన్స్ కొంచం డిజప్పాయింట్ అయినట్లే అనిపిస్తుంది.

# యూఎస్ వీధుల్లో దర్శనమిచ్చిన "అన్నాత్తే".!



ఇండియాస్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్ తలైవర్ రజినీకాంత్ హీరోగా తమిళ్ స్టార్ దర్శకుడు శివతో తెరకెక్కిస్తున్న లేటెస్ట్ చిత్రం "అన్నాత్తే". భారీ అంచనాలు నెలకొల్పుకున్నా ఈ చిత్రం ఇటీవలే కొంతమేర షూట్ ను హైదరాబాద్ లో కంప్లీట్ చేసుకుంది. అయితే ఇక్కడ షూట్ తో దాదాపు సగానికి షూట్ కంప్లీట్ చేసిన రజినీ వెంటనే ఓ చికిత్స నిమిత్తం కేంద్ర అనుమతితో యునైటెడ్ స్టేట్స్ అమెరికాకి వెళ్లారు. మరి అక్కడ ఆపరేషన్ సక్సెస్ గా కంప్లీట్ చేసేసుకున్నట్టు ఉన్నారు. ఆ హాస్పిటల్ బయట యూఎస్ వీధుల్లో తన కుమార్తె సౌందర్యంతో దర్శనం ఇచ్చారు. దీనితో తలైవర్ ఆల్ రైట్ అని అర్థం అయ్యిపోయింది. ఇక రజిని నటిస్తున్న ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా సన్ పిక్చర్స్ వారు భారీ బడ్జెట్ తో నిర్మాణం వహిస్తున్నారు. అలాగే రజిని మళ్ళీ షూట్ కి సిద్ధం అయ్యినట్టే అని చెప్పాలి.


PAY BACK TO SOCIETY · SNEHA CLUB

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

**SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS**

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989